టాప్ న్యూస్


## కేటీఆర్‌కు సిస్టర్ స్ట్రోక్



- చిన్నమెదడు చితికిపోయింది
- కాళేశ్వరం కూలేశ్వరం ఎందుకైందో చెప్పాలన్న మంత్రి సీతక్క

02

## రాష్ట్రాన్ని పాలించే అర్హతను రేవంత్ కోల్పోయాడు



- కవితను బీజేపీలోకి తీసుకోం
- అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పరస్పరం సహకరించుకుంటున్నాయి
- గతంలో బీఆర్ఎస్ప ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దోచుకుంటున్నాయి
- బీజేపీ ఎంపీ డీకే అరుణ

03

## అవన్ని తప్పుడు కథనాలు




- మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలు ఫేక్
- వేశ్యలా చూస్తున్నారనే ఎలిగేషన్స్ ఖండిస్తున్నాం
- హెల్త్ ఎమర్జెన్సీ వల్ల మిల్లా మాగీ ఇంగ్లాండ్‌కు వెళ్లింది
- మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, సీఈవో జూలియా మోర్లే వెల్లడి

04

## టీమిండియా కెప్టెన్‌గా గిల్

- 18 మంది ఆటగాళ్లతో జట్టు ప్రకటన
- జూన్ 20 నుంచి 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్
- యువ ఆటగాడికి టెస్ట్ పగ్గాలు.. వైస్ కెప్టెన్‌గా పంత్
- విరాట్, రోహిత్ జట్టులో లేకపోవడం లోటే: గౌతం గంభీర్

08



ANN తెలుగు

Follow: @ANNTELUGU

25-05-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 172 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




# టీం ఇండియాలా పని చేయాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి

### 2047 నాటికి భారత్‌ను సూపర్ పవర్‌గా చేద్దాం

ఇది 140 కోట్ల మంది భారతదేశ ప్రజల ఆకాంక్ష

రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం

కలిసి కట్టుగా పనిచేసి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుద్దాం

నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశంలో ప్రధాని మోదీ కామెంట్స్

'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్@ 2047' థీమ్‌తో మీటింగ్

దేశ అభివృద్ధికి రాష్ట్రాల ప్రగతే పునాది: సీఎం రేవంత్

తెలంగాణ సమగ్రాభివృద్ధికి సహకరించండి

లక్ష్య సాధనలో మొదటి వరుసలో ఉన్నాం

రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం

సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం

సమావేశంలో కీలక విషయాలను వివరించిన తెలంగాణ సీఎం

**ఢిల్లీ:** భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశ ప్రజల ఆకాంక్ష అని, మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి వేగాన్ని మనం పెంచాలని ప్రధాని మోదీ అన్నారు.

మిగతా 2లో




## మెట్రో విస్తరణకు అనుమతించండి

- ప్రధాని మోడీతో సీఎం రేవంత్ భేటీ
- డ్రైపోర్టును ఏర్పాటు చేస్తామని వెల్లడి
- రీజినల్ రింగురోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలకు ఏకకాలంలో ఆమోదం తెలపాలని కోరిక
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్రమే భరిస్తుందని వెల్లడి

02

## కేసీఆర్‌కు ఎవరైనా లేఖలు రాయొచ్చు

### కవితకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చిన కేటీఆర్

మూటల ముఖ్యమంత్రి రేవంత్ అని వ్యాఖ్య

తెలంగాణకు ఫట్టిన శని కాంగ్రెస్, దయ్యం రేవంత్ అన్న మాజీ మంత్రి

అరెస్టు చేయొద్దంటూ అమిత్ షా కాళ్ళు పట్టుకున్నారన్న కేటీఆర్

కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి అని ఘాటు వ్యాఖ్య

**మహా :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు, కుట్రదారులు ఉన్నారంటూ కవిత చేసిన కామెంట్స్ పెను దుమారం సృష్టిస్తున్నాయి. తాజాగా కవిత వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ అంతర్గత విషయాలను బయట మాట్లాడటం సరికాదన్నారు. అంతర్గత విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే మంచిదని పేర్కొన్నారు. కవిత లేఖ పెద్ద విషయం కాదని కొట్టిపారేశారు.

మిగతా 2లో



## ప్రతి రూపాయి ప్రజలకు పంచుతాం

### అందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

- ఆదాయాన్ని బీఆర్ఎస్ దోపిడీ చేస్తే న్యాయమా?
- పదేళ్లలో ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ లూటీ చేసింది
- ఫామ్‌హౌస్‌లో పడుకొని ఇప్పుడు ముసలి కన్నీరు పెడ్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




03

## ఏపీ జల దోపిడీ

- సీఎం, మంత్రులు ఏం చేస్తున్నట్టు?
- తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ
- అది కూడా నిలదీసే ధైర్యం కాంగ్రెస్ సర్కార్‌కు లేదా?
- మీ అలసత్వంలో రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి
- మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు

02





## కోవిడ్ కొత్త వేరియంట్లు

- జాగ్రత్త అంటున్న ఇన్సాకాగ్
- ఆస్పత్రులను సిద్ధం చేస్తున్న పలు రాష్ట్రాలు
- తీవ్రత తక్కువే అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

వివరాలు 3లో

## ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు

పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులు



**ఆదిలాబాద్ మహా :** క్రమశిక్షణతో పార్టీని నమ్ముకుని పని చేస్తే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చన్నదానికి నిదర్శనం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.

మిగతా 3లో

## అటవీ ప్రాంతాల అభివృద్ధికి సహకరిద్దాం

### అటవీ సంరక్షణ... ఆదివాసీల అభివృద్ధి రెండూ ఆవశ్యమే

చిన్నచిన్న అంశాలకు గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు

అటవీ శాఖ అధికారులకు ఫారెస్టు మినిస్టర్ కొండా సురేఖ ఆదేశం

విడతలవారీగా పనులను పరిష్కరించాలని డీఎఫ్ఓలకు మంత్రి సురేఖ ఆదేశం

ఆదిలాబాద్ జిల్లా ఉన్నతాధికారులకు మంత్రులు సురేఖ, సీతక్క దిశానిర్దేశం



**మహా :** అటవీ ప్రాంతాల అభివృద్ధికి అటవీ శాఖ ఉన్నతాధికారులు, డీఎఫ్ఓలు సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అటవీ సంరక్షణ... గిరిజనుల అభివృద్ధి రెండూ అనివార్యమేనని అన్నారు. నిబంధనలను పాటిస్తూ... అటవీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఫారెస్టు అధికారులు చూడాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత పనులు, అటవీ శాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం శనివారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.

మిగతా 3లో




# టీం ఇండియాలా పని చేయాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి

## 2047 నాటికి భారత్‌ను సూపర్ పవర్‌గా చేద్దాం

### ఇది 140 కోట్ల మంది భారతదేశ ప్రజల ఆకాంక్ష

- రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం
- కలిసి కట్టుగా పనిచేసి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుద్దాం
- నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశంలో ప్రధాని మోదీ కామెంట్స్
- 'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్@ 2047' థీమ్‌తో మీటింగ్
- దేశ అభివృద్ధికి రాష్ట్రాల ప్రగతే పునాది: సీఎం రేవంత్
- తెలంగాణ సమగ్రాభివృద్ధికి సహకరించండి
- లక్ష్య సాధనలో మొదటి వరుసలో ఉన్నాం
- రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం
- సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం
- సమావేశంలో కీలక విషయాలను వివరించిన తెలంగాణ సీఎం

**ఢిల్లీ:** భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశ ప్రజల ఆకాంక్ష అని, మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి వేగాన్ని మనం పెంచాలని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి కట్టుగా పనిచేసి, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. భారతదేశం పట్టణీకరణ వైపు వేగంగా కదులుతోంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల కోసం మనం కృషి చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం మన నగరాల చోదక శక్తిగా మారాలని ప్రధాని మోదీ అన్నారు.

### మోదీకి, భారత సైన్యానికి అభినందనలు

2047 నాటికి భారతదేశాన్ని సూపర్ పవర్‌గా, నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. వికసిత భారత్ ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు.. మోదీకి, భారత సైన్యానికి అభినందనలు చెప్పారు. 1971లో ఇందిరాగాంధీ నాయకత్వంలో పాకిస్థాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తుచేశారు. 'తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తాం. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది' అని రేవంత్ రెడ్డి వివరించారు.

### స్వాగతిస్తున్నాం..

'దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉంది. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించాం. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్లను ఏర్పాటు చేశాం. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని సీఎం చెప్పారు.

### మనందరి ఆశయం..

'మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించాం. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా.. మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, పోలీస్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నాం' అని రేవంత్ వివరించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తున్నాం. దేశానికి రైతే వెన్నెముక. ఆ వెన్నెముకను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నాం. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పారు. వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష. నేషన్ ఫస్ట్ - పీపుల్ ఫస్ట్.. అన్న ప్రాధాన్యతతో ముందుకు వెళుతున్నాం. ఈ దేశం రాష్ట్రాల సమాఖ్య. కేంద్రం సహాయ సహకారం మద్దతు లేకుండా తెలంగాణ రైజింగ్ విజన్ అమలు చేయలేం. తెలంగాణ సమగ్రాభివృద్ధికి సహకరించండి. వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ మొదటి వరుసలో ఉంటుందని మాట ఇస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మెట్రో విస్తరణకు అనుమతించండి

## ప్రధాని మోడీతో సీఎం రేవంత్ భేటీ

- డ్రైపోర్టును ఏర్పాటు చేస్తామని వెల్లడి
- రీజినల్ రింగురోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలకు ఏకకాలంలో ఆమోదం తెలపాలని కోరిక
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్రమే భరిస్తుందని వెల్లడి




**మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ఆయన ప్రధానికి వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. సమావేశంలో భాగంగా హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు సంబంధించిన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రధానిని అభ్యర్థించారు. ఈ విషయంలో పట్టణాభివృద్ధి శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వ్యూహాత్మకమైన రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన భూసేకరణ ఖర్చులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను నిర్మించే ప్రతిపాదనకు కేంద్రం సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో వాణిజ్య, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా హైదరాబాద్ సమీపంలో ఒక డ్రై పోర్టును ఏర్పాటు చేయాలనే ఆలోచనను కూడా ఆయన ప్రధాని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మార్గంతో పాటు గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా 370 కిమీ పరిధిలో రైల్వే లైన్ ప్రతిపాదించామని, ఇది రాష్ట్రాభివృద్ధికి కొత్త దిశలో మార్గం చూపుతుందని సీఎం ప్రధానమంత్రికి వివరించారు. సెమీకండక్టర్ రంగానికి మద్దతు ఇవ్వాలని సీఎం కోరారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) కు తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తోందని సీఎం తెలిపారు. పరిశ్రమలకు స్థలాలు, నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక సదుపాయాలు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నాయని రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి వివరించారు. ఐఎస్ఎంకు అనుమతించడం ద్వారా 2030 నాటికి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యానికి తోడ్పడుతుందని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వప్రైవేటు సంయుక్త భాగస్వామ్యంలో, ఎంఎస్ఎంఈ ల్లో ఉన్న రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. డీఆర్ డీవో, డిఫెన్స్ పీఎస్ యూలు ఉన్నత స్థాయిలో పని చేస్తున్నాయని, వాటి పరిధిలో వెయ్యికి పైగా ఎంఎస్ఎంఈలు – స్థానిక, అంతర్జాతీయ డిఫెన్స్ సంస్థలకు విడి భాగాలు తయారు చేస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వివరించారు.

# కేసీఆర్‌కు ఎవరైనా లేఖలు రాయొచ్చు

## కవితకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చిన కేటీఆర్

- మూటల ముఖ్యమంత్రి రేవంత్ అని వ్యాఖ్య
- తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, దయ్యం రేవంత్ అన్న మాజీ మంత్రి
- అరెస్టు చేయొద్దంటూ అమిత్ షా కాళ్ళు పట్టుకున్నారన్న కేటీఆర్
- కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి అని ఘాటు వ్యాఖ్య

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో అందరం కార్యకర్తలమే అని.. అందరం సమానమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువన్నారు. కేసీఆర్‌కు లేఖలు రాయడం సహజమే అని.. కేసీఆర్‌కు సూచనలు చేయాలంటే ఎవరైనా లేఖలు రాయొచ్చు అని మాజీ మంత్రి అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ఉండటం తెలంగాణ సమాజానికే అవమానమన్నారు. రేవంత్‌ది సీటుకు రూటు కుంభకోణమంటూ విమర్శించారు. ఓటుకు నోటు కుంభకోణం ఇంకా ఎవరూ మర్చిపోలేదని.. యంగ్ ఇండియా పేరుతో వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. రూ.50 కోట్లు ఇచ్చి రేవంత్ పీసీసీ పదవి కొనుక్కున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వయంగా చెప్పారన్నారు. రేవంత్‌కు బ్యాగ్‌మాన్ అనే పేరు ఎప్పుడో వచ్చిందన్నారు. ఢిల్లీ కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రేవంత్ మాటలు, మూటల ముఖ్యమంత్రి అంటూ దుయ్యబట్టారు. మూటలు పంచి రేవంత్ తన పదవిని కాపాడుకుంటున్నారని.. తనని తాను కాపాడుకునేందుకు ఢిల్లీ నేతల కాళ్లు పట్టుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు ఢిల్లీలో ఇద్దరు బాస్‌లు ఉన్నారని.. ఒకరు రాహుల్ గాంధీ.. మరొకరు మోదీ అన్నారు. 16 నెలల్లో 44 సార్లు ఢిల్లీ వెళ్లి అరుదైన రికార్డ్ సాధించారంటూ ఎద్దేవా చేశారు.

నిన్న రాత్రి చీకట్లో అమిత్‌షా కాళ్లు పట్టుకున్నారని, అరెస్ట్ చేయొద్దని ఈడీకి చెప్పాలని వేడుకున్నారన్నారు. నిజాయితీ ఉంటే సీఎం పదవి నుంచి రేవంత్ తప్పుకోవాలని.. లేదంటే ఢిల్లీ పెద్దలే రేవంత్‌ను తప్పించాలని డిమాండ్ చేశారు. అవినీతి సీఎంను ఎందుకు కొనసాగిస్తున్నారో రాహుల్ చెప్పాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు రూటు అంటూ కామెంట్స్ చేశారు. యావత్ దేశం ముందు తెలంగాణ పరువు తీస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు అయిందని ఆరోపించారు.



ఈడీ చార్జ్‌షీట్‌లో రేవంత్ పేరున్నా బీజేపీ స్పందించడం లేదన్నారు. బీజేపీకి నిజాయితీ ఉంటే తెలంగాణలో స్కామ్‌లపై స్పందించాలని అన్నారు. తెలంగాణలో స్కామ్‌లపై కేంద్ర ఏజెన్సీలు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోదీనే చెప్పారని.. ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ అవగాహనతో నడుస్తున్నాయన్నారు. పొంగులేటి ఇంట్లో ఈడీ తనిఖీలు జరిగి ఏడాదైందని.. తనిఖీల వివరాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలను బీజేపీ నేతలు ఎందుకు కాపాడుతున్నారని అడిగారు. వాల్మీకి స్కాంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రూ.45 కోట్లు వచ్చాయని.. ఈ స్కాంలో నిందితులపై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

### కేంద్రానికి డెడ్‌లైన్

నెలరోజుల్లోగా రేవంత్ అవినీతిపై స్పందించకపోతే ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామంటూ కేంద్రానికి డెడ్‌లైన్ విధించారు మాజీ మంత్రి. గవర్నర్‌ను కలిసి విచారణ కోరతామన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, దెయ్యం రేవంత్‌రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆ దెయ్యాన్ని, శనిని వదిలించడమే తమ పని అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు.

# కేటీఆర్‌కు సిస్టర్ స్ట్రోక్

## చిన్నమెదడు చితికిపోయింది

### కాళేశ్వరం కూలేశ్వరం ఎందుకైందో చెప్పాలన్న మంత్రి సీతక్క

**మహా :** అవాస్తవాల ప్రచారంలో బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గోబెల్స్ ను మించిపోయారని గిరిజన సంక్షేమ శాఖామంత్రి సీతక్క అన్నారు. శనివారం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కేటీఆర్ మర్చిపోయారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆమె గట్టిగా కౌంటర్ ఇచ్చారు. సిస్టర్ స్ట్రోక్ కు కేటీఆర్ చిన్న మెదడు చితికి పోయింది అంటూ సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమిషన్లు తీసుకున్నప్పుడు లేని భయం, ఇప్పుడు విచారణ కమిషన్ ముందుకు రావడానికి ఎందుకంటూ ప్రశ్నించారు. అబద్దాల పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ నడుస్తోందని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ ఎదుట హాజరయ్యేందుకు బీఆర్ఎస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలన్న మంత్రి, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవటంలో కేటీఆర్ చేసిన ఆరోపణను తిప్పికొట్టారు. కాళేశ్వరం కూలిపోయినపుడు అధికారంలో బీఆర్ఎస్ పార్టీయే ఉందన్నారు. కవిత చెప్పిన దెయ్యం బహుశా కేటీఆర్ నే కావచ్చు తాజాగా కవిత చెప్పిన దెయ్యం బహుశా కేటీఆర్ నే కావచ్చని సీతక్క వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు పొందడం కోసమే కేటీఆర్ పదేపదే ఈడీ ప్రస్తావన తెస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఆయనపైన కేసు నమోదు చేశారని సీతక్క గుర్తు చేశారు. అబద్ధాన్ని నిజం చేయడం కోసం కేటీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని సీతక్క విమర్శలు గుప్పించారు. కేటీఆర్ కు నిజాయితీ, నీతి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కూలేశ్వరం అయిందో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈడీ నేషనల్ హెరాల్డ్ కేసులో ముఖ్యమంత్రి పేరును ప్రస్తావించటంపై స్పందిస్తూ, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు సహాయం చేయటంలో తప్పులేదని మంత్రి సమర్థించారు.



# ఏపీ జల దోపిడీ

## సీఎం, మంత్రులు ఏం చేస్తున్నట్టు?

- తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ
- అది కూడా నిలదీసే ధైర్యం కాంగ్రెస్ సర్కార్‌కు లేదా?
- మీ అలసత్వంలో రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి
- మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు

**మహా:** తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకుపోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని ఆయన నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50 శాతం నిధులు, మిగతా 50 శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం? అని హరీశ్‌రావు అడిగారు.



**ఏపీతో పోరాటం చేయలేరు..**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతకాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి గారూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అటవీ ప్రాంతాల అభివృద్ధికి సహకరిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను మంత్రులకు వివరించారు. మంత్రి సురేఖ స్పందిస్తూ గిరిజనుల బతుకులు మారాలంటే ఆయా ప్రాంతాల అభివృద్ధి జరగాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, అంగన్వాడీలు, స్కూల్ భవనాలు, ఇండ్లు కట్టుకోవడానికి కూడా ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పగా ఆయా ప్రాంతాల్లోని డీఎఫ్ఓలకు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు లోబడి ఉన్నవాటిని పరిష్కరించాలని, ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ భూమి పరిరక్షణ అవసరమే కానీ, అటవీ ప్రాంత ప్రగతి కూడా అనివార్యమన్నారు. ఇక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో రోడ్లకి పర్మిషన్ ఇవ్వడం లేదని దాంతో రాకపోకలు ఇబ్బంది అవుతుందని చెప్పారు. ఈ విషయంపై ఇచ్చిన ప్రతిపాదనలు, వర్క్ సాంక్షన్ వివరాలు తమ వెంటనే అందజేయాలని సంబంధిత డీఎఫ్ఓను మంత్రి సురేఖ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో గిరిజనులు బోర్లు వేసుకుంటే ఎక్కడిక్కడ ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యేలు నివేదించిన పనుల మీద అధికారులు పరిష్కారం దిశగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. వాటిని మరొకసారి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. స్టేజ్ 1, స్టేజ్ 2, స్టేజ్ 3 వారీగా పనులను పూర్తి చేయాలని మంత్రి సురేఖ చెప్పారు. స్టేజ్ 1లో(వెంటనే అయ్యే పనుల) గురించి రెండు, మూడు రోజుల్లో ఒక ప్రత్యేక నివేదిక అందజేయాలని ఆదేశించారు. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సురేఖ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో శనివారం సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు మంత్రి చెప్పగా వారు తమ సమస్యలు వివరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా



చర్చించి, ఒక పరిష్కార మార్గాన్ని చూపించాలని అటవీ అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. గిరిజనుల అభివృద్ధికి అటవీ శాఖ ఉన్నతాధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం సౌకర్యాలైన రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్వాడీలు, తాగునీరు, కరెంటు లైన్లు ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. అటవీ చట్టాలపేరు మీద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఆపత్కాలంలో అంబులెన్సులు కూడా వెళ్లలేక పోతున్నాయని మంత్రి సురేఖ, సీతక్కలు ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల సరిహద్దుల్లో ఉండాల్సిన చెక్ పోస్టులు... గ్రామాల్లో ఏర్పాటుచేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాము పంపే రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను పెండింగులో పెట్టడం సరికాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను బట్టి అనుమతులు ఇవ్వకుండా కావాలనే తమ ఫైళ్లని అటవీ అధికారులు పెండింగ్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో, అభివృద్ధి కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అటవీ చట్టాలు చెబుతున్నాయని, 1980 కంటే ముందు ఉన్న పల్లెల్లో రహదారులుంటే... అవి పాడైతే అక్కడ మరమ్మతులు చేపట్టవచ్చని, అవసరమైన చోట కొత్త రహదారులు నిర్మించవచ్చని అటవీ చట్టాలు చెబుతున్నాయన్నారు. అయినా అటవీ అధికారులు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారని అడగ్గా... ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలకు సవివరంగా సమాధానాలు తెలుపాలని మంత్రి అన్నారు. అటవీ శాఖ నిబంధనలు అడ్డుగా ఉంటే.. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతులు తెప్పించాలని సూచించారు. అటవీ మీద ఆధారపడ్డ ఆదివాసీ గిరిజనులు అటవీ ఉత్పత్తులు సేకరించవచ్చని అటవీ చట్టమే స్పష్టం చేస్తుందన్నారు. అయినా తునికాకు, ఇప్పపువ్వు, పండ్ల సేకరణకు వెళ్లిన ఆదివాసీలను... గిరిజనులను ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని అటవీ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులు సేకరించడం గిరిజనులకు ఉన్న హక్కు అని... కేవలం వాటి కోసం అడవిలోకి వచ్చేవారిని ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. నిబంధనలకు లోబడే అధికారులు వ్యవహరించాలని చెప్పారు. అటవీ భూమిని పరిరక్షించాలని, అదే సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నారు. ఈ రెండింటినీ సమన్వయం చేసేలా అన్ని శాఖ అధికారులు వ్యవహరించాలని మంత్రి సూచించారు.


### మంత్రి సురేఖ, సీతక్కలకు ఆదిలాబాద్ ఎమ్మెల్యేల ప్రత్యేక ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు అటవీ ప్రాంత ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ అటవీ ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకునేందుకు అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్, డీఎఫ్ఓలతో మీటింగ్ ఏర్పాటు చేసి సమన్వయ పరిచినందుకు థ్యాంక్స్ చెప్పారు. తమ ప్రాంత సమస్యలపై మంత్రి సురేఖ, సీతక్కలు సానుకూలంగా స్పందిస్తున్నారని సమావేశంలో మాట్లాడారు. ఎక్కడ అటవీ శాఖ అధికారులతో తమకు సమన్వయ లోపం వచ్చినా మంత్రి సురేఖకి చెబితే తమకు సహకారం అందజేస్తున్నారని ఎమ్మెల్యేలు పునరుద్ఘాటించారు.

# ప్రతి రూపాయి ప్రజలకు పంచుతాం

## అందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

- ఆదాయాన్ని బీఆర్ఎస్ దోపిడీ చేస్తే న్యాయమా?
- పదేళ్లలో ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ లూటీ చేసింది
- ఫామ్‌హౌస్‌లో పడుకొని ఇప్పుడు ముసలి కన్నీరు పెడ్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మహా:** రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేటు కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్, విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్, హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని అన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్‌ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ముసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రశ్నించారు.

### అవకాశాలకు మార్గం..

రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యేతో కలిసి భట్టి అపాయింట్మెంట్ లెటర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పాలించే అర్హతను
# రేవంత్ కోల్పోయాడు

## కవితను బీజేపీలోకి తీసుకోం

అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పరస్పరం సహకరించుకుంటున్నాయి
గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దోచుకుంటున్నాయి
బీజేపీ ఎంపీ డీకే అరుణ



**మహా :** సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేషనల్ హెరాల్డ్ కు విరాళాలు సేకరించారన్న కేసులో రేవంత్ రెడ్డి పేరు ఉంది.. అయినా ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని డీకే అరుణ ప్రశ్నించారు. 80 లక్షల రూపాయలు రేవంత్ రెడ్డి సూచన మేరకు విరాళాలు ఇచ్చారని, అనేక మంది విరాళాలు ఇవ్వాలని చెప్పినట్లు సమాచారం ఉందన్నారు. డీకే శివ కుమార్ ఇప్పటికే విరాళాలు ఇచ్చినట్లు ఒప్పుకున్నాడని, రేవంత్ రెడ్డి విరాళాలు పేరుతో ఎంతమంది నుంచి వసూళ్లు చేశారో అని అన్నారు. ఇప్పటికే ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలుకెళ్లొచ్చాడని డీకే అరుణ గుర్తు చేశారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ అవినీతిపై విచారణ చేపడుతామని చెప్పారు కానీ, ప్రకటనలకే తప్ప యాక్షన్ తీసుకోవటం లేదన్నారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ లు ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని డీకే అరుణ ఆరోపించారు. గత ప్రభుత్వం సీబీఐని రాకుండా బ్యాన్ విధించిందని, గతంలో చెప్పిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి సీబీఐ విచారణకు ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం కూడా తెలంగాణను దోచుకుంటుందని మండిపడ్డారు. హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రేవంత్ రెడ్డి పాలించే అర్హత కోల్పోయారన్నారు. తెలంగాణ దేశానికే ఆదర్శం అని చెప్పడానికి ఎలా నోరు వస్తుంది..? అని డీకే అరుణ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన అనంతరం పదేళ్ల పాటు కుటుంబం దోచుకుంది.. ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకుని బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు.


రేవంత్ రెడ్డి టాలెంట్ ఎందులో ఉందో అందరికీ తెలుసని, ప్రధాని నరేంద్ర మోడీని నోటికొచ్చినట్టు మాట్లాడుతారంటూ, కేంద్ర ప్రభుత్వం నిధులు లేకపోతే రాష్ట్రంలో అభివృద్ధే లేదన్నారు. తెలంగాణ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఎదుగుతుందని జీర్ణించుకోలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో దేశ ప్రధాని, సైనికులకు అండగా ఉండాల్సిన ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కల్లు బైర్లు కమ్మేలా బుద్ధి చెప్పారని, మన దేశ శక్తిని అందరూ మెచ్చుకుంటుంటే అది జీర్ణించుకోలేక మరో రకంగా మాట్లాడుతున్నారంటూ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం విఫలమైందని, వర్షాలకు ధాన్యం తడిసి ముద్దై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 60 లక్షల ఎకరాల్లో 130 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, రెండు నెలలు అవుతున్నా కొనుగోలు పూర్తి కాలేదన్నారు. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతాంగాన్నిఆదుకోవడం మానేసి కుర్చీ కాపాడుకోవడంపైనే రేవంత్ దృష్టి పెడుతున్నారని దుయ్యబట్టారు. తడిసిన ధాన్యాన్ని సరైన సమయంలో సేకరిస్తే మంచి బియ్యం తీయొచ్చన్నారు. మరోవైపు, పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదని, నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. పునరావాస కేంద్రాలలో పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, పాలమూరు రంగారెడ్డి కి జూరాల నుంచి రావాల్సిన అప్రోచ్ నిర్మించడం లేదన్నారు. శ్రీశైలం నుంచి అప్రోచ్ తీసుకోవడం ద్వారా వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతుందని డీకే అరుణ అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ అవినీతి చేసినందుకు గద్దె దించారని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకరికి ఒకరు కవచంలా ఉంటున్నారన్నారు. మాకు అధికారం ఇస్తే ఎవరెంత దోచుకున్నారో చెప్తామని అరుణ స్పష్టం చేశారు. కవిత లేఖపై మాట్లాడుతూ.. సీక్రెట్ గా రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో వారే సమాధానం చెప్పాలన్నారు. తండ్రి అయినా లీక్ చేయాలి లేదా కవితనైనా లీక్ చేయాలి.. లేదా ఆమె అన్న, భావ అయినా లీక్ చేసి ఉండాలన్నారు. కవిత ను ఎప్పటికీ మేం బీజేపీలోకి తీసుకోమని అరుణ తేల్చి చెప్పారు.

# కొత్త కోవిడ్ వేరియంట్లు

## జాగ్రత్త అంటున్న ఇన్సాకాగ్.. ఆస్పత్రులను సిద్ధం చేస్తున్న పలు రాష్ట్రాలు

తీవ్రత తక్కువే అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు



**మహా :** కరోనా వైరస్ కొత్త వేరియంట్ల రూపంలో దేశంపై మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్‌కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో బయటపడగా ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.

ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్. 7, ఎన్‌బీ. 1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్య శాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. ఢిల్లీలో కేసులతో అక్కడి బీజేపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. పలు ఆస్పత్రులను అక్కడి సీఎంతో పాటు ఉన్నతాధికారులు తనిఖీలు చేస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి సలహాలు, సూచనలను అందిస్తున్నారు. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

**గాంధీలో ప్రత్యేక వార్డు**

కరోనా వేరియంట్ రాష్ట్రంలోకి ప్రవేశించడం, ఒకరికి వ్యాధి లక్షణాలున్నట్లు తేలడంతో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. గాంధీ ఆస్పత్రిలో 35 పడకల ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లా ఆస్పత్రులను ప్రభుత్వం అలర్ట్ చేసింది. కావాల్సిన పరికరాలను సమకూర్చుకోవడంతో పాటు వ్యాధి నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించింది.



## బీఆర్ఎస్ దయ్యాల పార్టీ

- తెలంగాణ ప్రజల పాలిట రాబందు
- పార్టీలో లీడ్ కోసం కేటీఆర్, హరీశ్, కవిత కుస్తీలు
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాట్ కామెంట్స్

**మహా:** బీఆర్ఎస్‌పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ దయ్యాల పార్టీ అంటూ కామెంట్స్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రజల పాలిట రాబంధులని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళకైనా ప్రజలకు వాస్తవాలు చెప్పినందుకు కవితను, కేటీఆర్‌ను మెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని, బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే విషయాన్ని కాంగ్రెస్ మొదట్నుంచి చెప్తూనే ఉన్నదని తెలిపారు. బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుందో బీజేపీ నేతలకు స్పష్టంగా తెలుసునని వ్యాఖ్యానించారు. అందుకే ఆ రెండు పార్టీలు ఒకదానికొకటి సపోర్టుగా పనిచేస్తాయని, కవిత లేఖతో ఆ విషయం మరింత తేటతెల్లం అయిందన్నారు. కేసీఆర్ తర్వాత రెండో స్థానం కోసం కవిత, కేటీఆర్, హరీశ్ రావుల మధ్య వార్ నడుస్తుందన్నారు.

# గ్రూప్ పరీక్షల శిక్షణ పేరుతో ఏడేళ్లుగా హైదరాబాద్‌లో సిరాజ్ మకాం

## సిరాజ్, సమీర్ కలిసి ఐదు చోట్ల రెక్కీ చేసినట్లు గుర్తింపు

హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ
ఎన్ఐఏ విచారణలో వెలుగులోకి కీలకాంశాలు



**మహా :** ఉగ్రకదలికలపై తీవ్ర దృష్టి సారించిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), హైదరాబాద్‌లో కీలకంగా మకాం వేసిన సిరాజ్ అనే వ్యక్తి చుట్టూ దర్యాప్తును ముమ్మరం చేసింది. గత ఏడు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షల శిక్షణ పేరుతో హైదరాబాద్‌లో తిష్ట వేసిన సిరాజ్, పక్కా వ్యూహంతో కార్యకలాపాలను సాగించినట్లు అధికారులు గుర్తించారు. సిరాజ్‌తో కలిసి ఉన్న సమీర్ అనే వ్యక్తి హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ చేసినట్లు తెలిసింది. గత సంవత్సరం నవంబరు 22న ముంబయి అంధేరిలో జరిగిన ఓ మత కార్యక్రమానికి సిరాజ్, సమీర్ హాజరైనట్లు విచారణలో వెల్లడైంది. అందులో అధాన్ ఖురేషి, దిల్వాన్, మొహిసిన్ షేక్, జసీర్ అలియాస్ అమన్, ఫహాద్, అమిర్ అన్సారీ వంటి వ్యక్తులెందరికీ సంబంధించిన సంబంధాలు కూడా వెలుగుచూశాయి. ఒమన్, సౌదీ దేశాల నుంచి సిరాజ్, సమీర్ లకు ఆర్థిక సాయం అందినట్లు గుర్తించిన అధికారులు ఆ ఛానెళ్ళపై ప్రత్యేక దృష్టి సారించారు. అదే విధంగా యూపీకి చెందిన బాదర్ అనే వ్యక్తం, పర్హాన్ మో.ిసుద్దీన్ అనే వరగంల్ యూవకునితో సిరాజ్ కు సంబంధాలున్నట్లు తెలిసింది. బాదర్ తో సిగ్నల్ యాప్ ద్వారా కాంట్రాక్ట్‌లో ఉండటం, పర్హాన్ కోసం స్థాపించిన సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్న ఇతరులను కూడా గుర్తించే ప్రయత్నంలో ఎన్ఐఏ దేశీయంగా, అంతర్జాతీయంగా ఉగ్రవాద అనుకూల స్వభావమున్న యువకులతో సంబంధాలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. సిరాజ్, సమీర్ల ప్లాన్ ఏమిటన్న దానిపై స్పష్టత కోసం అధికారులు మరింత లోతుగా ఆరా తీస్తున్నారు. ఈ విచారణతో పాటు ఇతర అనుమానాస్పద చర్యలను పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకునే దిశగా భద్రతా సంస్థలు సన్నద్ధమవుతున్నాయి.

### ఘనంగా మహేష్ కుమార్ గౌడ్
# పుట్టిన రోజు వేడుకలు

## కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు



(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి రాజకీయ వారసత్వం లేకున్నా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పగ్గాలు చేపట్టేంత ఎత్తుకు ఎదిగారన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాయలం ప్రజా సేవాభవన్ లో టీపీసీసీ రథ సారథి పుట్టిన రోజు వేడుకలను నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పండగలా జరుపుకున్నారు. హాజరైన కాంగ్రెస్ శ్రేణులు, మహేష్‌కుమార్ గౌడ్ కటౌట్ మధ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో సాధారణ కార్యకర్త స్థాయి నుండి కృషి పట్టుదల క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగిన బడుగు బలహీన వర్గాల నాయకుడు మహేష్‌కుమార్ గౌడ్ అని కొనియాడారు. ఆయన నేతృత్వంలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని అన్నారు. ఆయన సూచనలు సలహాలు పాటిస్తూ అంతా కలిసి కట్టుగా ఆదిలాబాద్ నియోజక వర్గంలోనూ పార్టీని పూర్తి స్థాయిలో పటిష్ట పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకె ఆనందర్ రావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షుడు మునిగెల నర్సింగ్, కాంగ్రెస్ పట్టణధ్యక్షుడు గుడిపల్లి నగేష్, సుధాకర్ గౌడ్ , మునిగెల విటల్ ,మాజీ కౌన్సిలర్లు జాఫర్ అహ్మద్, బండారి సతీష్ , ఆవుల వెంకన్న, సుకేందర్, కొందూరి రవి, ఎంఏ షకీల్, ఖయ్యూం, రవూఫ్, లత, సోనియా, శ్రీలత, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బాధితుడికి ఫోన్ అందజేత

**మహా, హైదరాబాద్:** సైదాబాద్ పోలీసుల పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2023లో ఆండ్రాయిడ్ ఫోన్ పోయిందంటూ బాధితుడు అరవింద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండేళ్లైనా ఫోన్ తిరిగి రాకపోవడంతో బాధితులు ఆశలు వదులుకున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా మొబైల్‌ను గుర్తించే పనిలో పడ్డారు. శనివారం బాధితులకు ఫోన్ చేసి మొబైల్ దొరికిందని చెప్పడంతో ఆనందానికి అవధులు లేవు. దీంతో సైదాబాద్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్, కానిస్టేబుల్ పీసీ కిరణ్‌లు బాధితుడు అరవింద్‌కు మొబైల్ అందించారు. సైదాబాద్ పోలీసుల పనితీరుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఐఫోన్ కాకపోయినా .. నార్మల్ ఫోన్‌పై కూడా శ్రద్ధ పెట్టి రికవరీ చేయడంపై అరవింద్ సంతోషం వ్యక్తం చేశారు.

EDITORIAL సంపాదకీయం

# భూముల లెక్కలకు రంగం సిద్ధం

## జీడీపీఎస్ ద్వారా సర్వేకు సన్నద్ధం



- గడ్డం కృష్ణ మూర్తి,
సీనియర్ జర్నలిస్ట్, అసోసియేట్ ఎడిటర్

దేవాదాయశాఖ పరిధిలోని భూములపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. భూభారతి చట్టం అమల్లోకి రావడంతో ప్రభుత్వ భూము లు, దేవాదాయశాఖ పరిధిలోని భూముల లెక్క తేల్చాలని నిర్ణయించింది. దేవాదాయశాఖ పరిధిలోని వేలాది ఎకరాల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఫిర్యాదులు దశాబ్దాలుగా వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది. రూ.కోట్ల విలువైన భూములను సంరక్షించకపోతే భవిష్యత్‌లో దేవాదాయ శాఖ ఆస్తులను కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్న సందర్భంలో భూముల సంరక్షణకు ప్రభుత్వం కార్యాచరణ మొ దలుపెట్టింది. తాజాగా భూభారతి అమల్లోకి రావడంతో దేవాదాయ శాఖ భూములను గుర్తించడానికి సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. రెవెన్యూ, దే వాదాయ శాఖ రికార్డుల ఆధారంగా సర్వేచేసి దేవాదాయ శాఖ భూములను గుర్తించి కంచె వేయాల నే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ సర్వేకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఒక జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది.

**ప్రైవేట్ ఏజన్సీల ద్వారాజీడీపీఎస్ సర్వేకు సన్నాహాలు**

దేవాదాయ భూములను గుర్తించేందుకు జీడీపీఎస్ (గ్లోబల్ డిఫరెన్షియల్ పొజిషన్ సర్వే) చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్లతో ఇటీవల జరిగిన సమావేశంలో ఈమేరకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. అన్యాక్రాంతమైన భూములతోపాటు, దేవాదాయ శాఖకు సంబంధించి మొత్తం భూములను సర్వే చేయాలని నిర్ణయించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈసర్వే చేపట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏదైనా ఒక జిల్లాను పైలెట్‌గా ఎంపిక చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సర్వే సందర్భంగా వెలుగులోకి వచ్చే సమస్యలను అధిగమించేలా మార్గదర్శకాలు రూపొందించి పూర్తిస్థాయిలో అన్ని జిల్లాల్లో మొత్తం దేవాదాయశాఖ భూములన్నింటినీ సర్వే చేయనున్నారు.

**సర్వే తర్వాత భూముల స్వాధీనం**

రెవెన్యూ, దేవాదాయ శాఖలు సంయుక్తంగా ఈసర్వే నిర్వహిస్తారు. అవసరమైన చోట అటవీ, నీటి పారుదల శాఖ అధికారులకు కూడా సర్వేపై నోటీసులివ్వనున్నారు. దేవాదాయ శాఖ భూముల రికార్డుల ఆధారంగా రెవెన్యూ శాఖతో కలిసి ఈ సర్వే చేపడతారు. రికార్డుల్లో ఉన్న ప్రకారం సర్వే నిర్వహించి హద్దురాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఈక్రమంలో ఆక్రమణలుంటే బయటకు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. దేవాదాయ శాఖ పరిధిలో కాకుండా ఆక్రమణదారుల పరిధిలో ఈ భూములుంటే వాటిని ఎంతమేర ఆక్రమించారనే అంశాన్ని గుర్తించి ఆక్రమణల నుంచి వెళ్లాల్సిందిగా నోటీసులందించనున్నారు. అనంతరం అవసరమైతే ఆక్రమణదారులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి భూములు స్వాధీనం చేసుకుంటారు. భూములస్వాధీనంతో పాటు భూములన్నింటికీ హద్దులు నిర్ణయిస్తారు. అనంతరం భూముల స్వభావం, వనరుల ఆధారంగా కౌలు నిర్వహించి ఆదాయాన్ని సృష్టించేలా స్పష్టమైన ఆదేశాలను దేవాదాయశాఖ ద్వారా అమల్లోకి తేవాలని భావిస్తున్నారు.



**యథేచ్ఛగా ఆక్రమణల పర్వం**

దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాల నిమిత్తం సంస్థానాధీశుల కాలం నుంచి నిర్మాణ సమయంలో నే భూములను భూదాతలు విరాళాలుగా కేటాయించారు. ఆ భూములపై వచ్చే కౌలు ఆధారంగా దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు సమర్పించడంతోపాటు, ఉత్సవాలు, పూజారులకు జీతభత్యాలు అందేలా ఏర్పాట్లు చేశారు. అయితే కాలక్రమంలో భూముల విలువలు పెరగడం, భూములకు సాగునీరు అందుబాటులోకి రావడం, అదే విధంగా సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ ప్రభావం ఉండడం వంటి కారణాలతో ఆలయాల భూములు అన్యాక్రాంతమవడం మొదలైంది. ప్రతి జిల్లాలో ఉండే ఆలయాల ఎగ్జిక్యూటివ్ అధికారులే ఆయా భూములను పరిశీలిస్తూ, కౌలుకు కేటాయిస్తూ, భూములు కబ్జాకు గురికాకుండా చూడాల్సి ఉంటుంది. అయితే దేవాదాయ శాఖలో ఈవోల కొరత ఉండడం, ఒక్కో ఈవో నాలుగైదు ఆలయాలకు అధికారిగా వ్యవహరిస్తుండడంతో వారు భూముల సంరక్షణపై దృష్టిసారించలేకపోతున్నారు. దీనికి తోడు రాజకీయ పలుకుబడి గలిగినవారు, కబ్జాదారులకు అండగా నిలుస్తుండడంతో దేవాలయాల భూముల కబ్జాలు యథేచ్ఛగా కొనసాగాయ ని చెప్పవచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ రికార్డుల పరంగా 14,769 ఎకరాల దేవాదాయ భూములుంటే అధికారికంగానే 2,708 ఎకరాల భూమి కబ్జాకు గురైందని నిర్ధారించగా, అనధికారికంగా అది సుమారు 5వేల ఎకరాల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహాలో దేవాలయాల భూములు అన్యాక్రాంతమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో దశాబ్దాలుగా భూములు కౌలుకు తీసుకుంటున్న రైతులే కబ్జాలకు పాల్పడితే, కొన్ని దేవాలయాల పరిధిలో ఆలయాల నిర్వాహకులు, ధర్మకర్తలు, దేవస్థాన అర్చకులు సైతం ఆక్రమణలకు తోడ్పాడునందిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాకే దేవాలయ భూములను సర్వేచేసి హద్దురాళ్లు నిర్ణయించడంతో పాటు వాటికి ఫెన్సింగ్ వేసిబోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**పెద్దఎత్తున భూముల ఆక్రమణలు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ పెద్దఎత్తున భూములు ఆక్రమణలకు లోనయ్యాయని తెలుస్తోంది. భూముల విలువ కోట్లలోకి చేరడంతో వీటిని సంరక్షించడం అధికారులకూ తలనొప్పి గా మారిందని చెబుతున్నారు. ఉదాహరణకు సూర్యాపేట జిల్లా బూరుగడ్డ వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన మొత్తం 581 ఎకరాల భూములు కౌలుదారుల చేతిలో బందీ అయ్యాయి. దాదాపు 30 ఏళ్లుగా వారి ఆధీనంలోనే ఉండడంతో దేవాదాయశాఖ అధికారులు కూడా అదుపు చేయలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల గ్రామస్తులంతా నిలదీసిన క్రమంలో నామమాత్రపు కౌలు ఇస్తున్నారని చెబుతున్నారు. ఈ భూముల్లో కబ్జాలు సైతం యథేచ్ఛగా సాగుతున్నాయి. భూముల్లో ఏకంగా ఇళ్లను నిర్మిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. నివారించాల్సిన అధికారులు ఇళ్ల నిర్మాణదారుల నుంచి లంచాలు తీసుకొని మిన్నకుండి పోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. హుజూర్‌నగర్ రామాలయం సంబంధించి 450 ఎకరాల భూమి ఉండగా, పెద్దఎత్తున కబ్జాకులోనయినట్లు తెలుస్తోంది. పట్టణ సమీపం లోనే ఈ భూములున్నా కబ్జాల ను నివారించలేకపోతున్నారు. ఈ భూముల కబ్జాలు చేసిన వారు ఏకంగా ఎకరం రూ.25లక్షల వరకు అమ్మేస్తున్నా పట్టించుకునేవారు లేకుండా పోయారు. గుర్రంపోడు మండలంలోనూ కొప్పోలు సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల ఆక్రమణలపై తరచూ గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్నా సర్వే చేసి నిగ్గుతేల్చలేకపోతున్నారు. ఈ ఆలయానికి దాదాపు 81 ఎకరాల భూమి ఉండగా, దాదాపు 40 ఎకరాల భూమి కబ్జాకు లోనయిందనే ఫిర్యాదులున్నా యి. ఆలయ కమిటీ తరపున పలుమార్లు సర్వే కు ఉన్నతాధికారులకు విన్నవించినా ఏదో ఒకసాకుతో తప్పించుకుంటూ వస్తున్నారు. కబ్జాదారులకు రాజకీయ నాయకుల అండదండతోనే ఆలయ భూముల సర్వే సాగకుండా అడ్డుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలా పలు ఆలయ భూములు భారీగా కబ్జాకు లోనయ్యాయని, సర్వేతో వీటన్నింటికీ చెక్‌పడడంతో పా టు దేవాదాయశాఖ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయని, తద్వారా ఆలయాల మనుగడకు తోడు, ఉత్సవాల నిర్వహణ ధూప, దీప నైవేద్యాలకు, అర్చకుల జీవనోపాధి మెరుగవుతుందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

# అవన్నీ తప్పుడు కథనాలు

## మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలు ఫేక్

### వేశ్యలా చూస్తున్నారనే ఎలిగేషన్స్ ఖండిస్తున్నాం
### హెల్త్ ఎమర్జెన్సీ వల్ల మిల్లా మాగీ ఇంగ్లాండ్‌కు వెళ్లింది
### మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, సీఈవో జూలియా మోర్లే వెల్లడి




**మహా:** ఇండియాలో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీల నుంచి మిస్ ఇంగ్లాండ్ 2025 మిల్లా మాగీ వైదొలగిన విషయాలపై మిస్ వరల్డ్ సంస్థ స్పందించింది. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, సీఈవో జూలియా మోర్లే శనివారం స్పందించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలను ఖండించారు. ఆమె చేసిన ఆరోపణలు.. మిస్ వరల్డ్ 2025 పోటీల్లో ఆర్గనైజర్లు కంటెస్టెంట్లను వేశ్యల్లా చూస్తున్నారని మిస్ ఇంగ్లండ్ మిల్లా ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆరోపించారు. పార్టీల్లో ఇద్దరు అందగత్తెలకు ఒక్కో టేబుల్ చొప్పున కేటాయించారని, వారు ఆ టేబుల్ వద్ద కూర్చొన్న అతిథులను అలరించాలని చెప్పారు. ఇలాంటి చోట ఉండలేక పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిపారు.

### హెల్త్ ఎమర్జెన్సీ అని ఇంగ్లాండ్‌కు

ఈ నెల ప్రారంభంలో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తన తల్లి, కుటంబ సభ్యుల ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి కారణంగా ఈ పోటీల నుంచి విరమించుకోవాలని సంస్థను కోరినట్లు ఆమె తెలిపారు. మిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని జూలియా మోర్లే వెంటనే స్పందించి, ఆమె కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించారు. తక్షణమే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపే ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మిస్ మిల్లా మిస్ వరల్డ్ పోటీల నుంచి వైదొలిగిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్ 1వ రన్నరప్ అయిన మిస్ షార్లెట్ గ్రాంట్ ఆమె ఇంగ్లాండ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ముందుకొచ్చారని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ షార్లెట్ బుధవారం ఇండియాకు చేరుకున్నారని, మిస్ వరల్డ్ సోదరభావంతో ఆమెను పోటీలలో పాల్గొనటకు అనుమతించడం జరిగిందని ఈ పోటీలలో ఆమె పాల్గొంటున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై, కొన్ని యూకే మీడియా సంస్థలు మిల్లా మాగీ పోటీలలో ఎదుర్కొన్న అనుభవాలపై తప్పుడు, అపవాదకరమైన కథనాలను ప్రచురించినట్లు సంస్థకు తెలియడంతో ఆ ఆరోపణలను ఖండిస్తూ, ఆ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. తప్పుడు కథనాలు నిరాధారమైనవని, ఆ ఆరోపణలను ఖండిస్తూ జూలియా మోర్లే ఆ ప్రకటనలో వివరించారు. మిస్ వరల్డ్ సంస్థ నిజాయితీ, గౌరవం, "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే విలువలకు నిబద్ధంగా పోటీలు కొనసాగుతున్నాయి. మీడియా సంస్థలు జర్నలిస్టిక్ విలువలు పాటిస్తూ, తప్పుడు సమాచారాన్ని ప్రచురించే ముందు తగిన ఆధారాలతో, వివరణతో ధృవీకరించుకోవాలని జూలియా మోర్లే ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.






## మిస్ వరల్డ్ ఫ్యాషన్ ఫినాలేలో

# తలుక్కుమన్న తెలంగాణ డిజైన్లు

### పోచంపల్లి, గద్వాల, గొల్ల భామ చేనేత చీరలతో ర్యాంపు వాక్

### వందకుపైగా దేశాల భామలతో తెలంగాణ డిజైన్లకు ప్రపంచఖ్యాతి

**మహా:** మిస్ వరల్డ్ వేదికపై మరోసారి తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలు తళుక్కున మెరిసాయి. ఇవాళ జరిగిన వరల్డ్ ఫ్యాషన్ ఫినాలే షోలో పోటీదారులు అందరూ తెలంగాణకు ప్రత్యేకమైన పోచంపల్లి, గద్వాల్ చీరలు ధరించి ర్యాంపుపై వాక్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అంతర్జాతీయ ఖ్యాతి పొందిన పోచంపల్లి హ్యాండ్లూమ్ వస్త్రాలతో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు మెరిశారు. వందకు పైగా దేశాల ప్రతినిధులు చీరకట్టులో సంప్రదాయబద్ధంగా కనిపించారు. అమెరికా కరేబియన్ దేశాలకు చెందిన సుందరీమణులు చేనేత వస్త్రాలతో ర్యాంప్ వాక్ తో ఆకట్టుకున్నారు. ఇక యూరోప్ ఖండానికి చెందిన దేశాల ప్రతినిధులు గొల్ల భామల చేనేత చీరలతో మెప్పించారు. యూనెస్కో గుర్తింపు పొందిన గొల్ల భామల చేనేత వస్త్రాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా యూరోపియన్ దేశాల కంటెస్టెంట్లు మిస్ వరల్డ్ ఫ్యాషన్ షోలో రాంప్ వాక్ చేశారు. ఇక మిస్ ఇండియా నందిని గుప్తా ఎరుపు రంగు పటోలా లెహంగాలో తళుక్కు మన్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలతో డిజైన్లు చేయడం ఆనందంగా, గర్వంగా ఉందని డిజైనర్ అర్చనా కొచ్చారు అన్నారు. దీని ద్వారా చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి దక్కుతుందని తెలిపారు. ఫ్యాషన్ ఫినాలేకు హాజరైన న్యాయ నిర్ణేతలు, ఆహుతులు తెలంగాణ సంప్రదాయ బద్ధమైన డిజైన్లను చూసి ప్రశంసలు కురిపించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుందరీమణులు స్థానిక చేనేతలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించటం ఆ డిజైన్లకు, తయారీదారులకు మంచి గుర్తింపును, మార్కెటింగ్ అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. తెలంగాణ చేనేత వస్త్రాల ధారణతో ర్యాంపుపై సందడి చేసిన అనంతరం, ప్రపంచ ప్రఖ్యాత డిజైనర్లు రూపొందించిన ఆధునిక ఫ్యాషన్ డ్రెస్ లతో ర్యాంపుపై మిస్ వరల్డ్ కంటెస్టంట్లు వాక్ చేశారు.

**రచనలకు ఆహ్వానం**

ప్రతిరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# తెలంగాణలో మరో 4 రోజులు భారీ వర్షాలు

**మహా :** తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. మరోవైపు మంగళవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.ఈ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ అయ్యాయి. ఏపీ, తెలంగాణలో భిన్నమైన వాతావరణమైన పరిస్థితులు కొనసాగుతున్నాయి. గత కొద్దిరోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో నాలుగైదు రోజుల పాటు కూడా ఇదే పరిస్థితులు ఉన్నాయి. ఇదిలా ఉంటే వచ్చే వారంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో భారీ వర్షాలు పడొచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది.

**తెలంగాణకు భారీ వర్ష సూచన**

తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు లేదా ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చని పేర్కొంది. శనివారం నిర్మల్, నిజామాబాజ్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. 40 50 కి,మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. వీటితో పాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ వర్షాలు కురిశాయి. ఈ జిల్లాలకు హెచ్చరికలు జారీ అయ్యాయి.

ఆదివారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఇక ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడొచ్చు. మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాలకు కూడా ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

తెలంగాణలోని పలు జిల్లాల్లో మే 27వ తేదీ వరకు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆ తర్వాత కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడొచ్చని పేర్కొంది. భారీ వర్షాల సూచనతో పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నాయి. అయితే మే 27 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో మళ్లీ కూడా భారీ వర్షాలు పడొచ్చు.

**ఏపీకి వర్ష సూచన**

మంగళవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ రోజున భారీ వర్షాలకు ఆస్కారం ఉందని హెచ్చరించింది.ఉద్యానవన రైతులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. శనివారం అల్లూరి, మన్యం,తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలో పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసింది. అనకాపల్లి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిశాయి.

# సర్వేయర్లకు శిక్షణ తరగతులు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ సూచించారు.

**వరంగల్ మహా;** భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ తో పాటు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై



ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# ప్రజా సేవాభవన్

## శనివారం ప్రజా దర్బార్ నిర్వహణ.. హాజరైన వందలాది మంది

**ఆదిలాబాద్ మహా :** సమస్యలతో వచ్చిన వారికి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఒక చక్కటి పరిష్కార వేదికగా నిలుస్తోంది.ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధినుండే కాకుండా జిల్లానుండి ప్రతీ రోజు ప్రజలు తమ కష్టాలు చెప్పుకునేందుకు ప్రజా సేవాభవన్ గడప తొక్కుతారు. అక్కడ వారికి కంది శ్రీనివాస రెడ్డి రూపంలో ఒక రకమైన భరోసా దొరుకుతుంది. అందుకే నిత్యం ప్రజా సేవాభవన్ నాయకులు కార్యకర్తలు ప్రజలతో సందడిగా ఉంటుంది. శనివారం పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజక వర్గ ప్రజల కొరకు కంది శ్రీనివాస రెడ్డి పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ప్రజా దర్బార్ నిర్వహించారు. పలువురు శ్రేణులు ప్రజలు ఆయనను కలసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కారణాలతో తరలివచ్చిన ప్రజలతో ,పార్టీ శ్రేణులతో ఆయన క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది.ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి వాటి పట్ల కంది శ్రీనివాస రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులు దుర్మరణం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమలేశుని వద్ద ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బంధువుల ఇంటి నుంచి బయలుదేరి వస్తుండగా మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కడ్తాల్ మండలం, పల్లె చెల్క తండాకు చెందిన విస్లావత్ అశోక్ (22), నల్లగొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం, దంజిలాల్ తండాకు చెందిన రామవత్ అరుణ్ (24) ఇద్దరు యువకులు పల్లె చెల్క తండా గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగే విందులో పాల్గొనడానికి హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి యాచారం సమీపం వద్దకు చేరుకోగానే గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో విస్లావత్ అశోక్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన రామవత్ అరుణ్ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం ఎమ్మెల్యే రంగారెడ్డి


## 3500 ఇండ్లు మంజూరు అదనంగా మరో వెయ్యి

### లబ్ధిదారులకు పత్రాలు ఎమ్మెల్యే అందజేత

### నేటి నుంచి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

### గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో సంక్షేమం మార్చిండ్రు

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆదిభట్ల తుర్కయంజాల్ మున్సిపాలిటీలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం. శనివారం రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల పరిధిలోని, బొంగులూరు ప్రమిద గార్డెన్లో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీకి సంబంధించి ఎంపికైన 822 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా పాలనలో రాష్ట్రంలోని నిరుపేదలకు అండగా ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా, పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అదనంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి మరో వెయ్యి ఇళ్లను తీసుకువచ్చి, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయించి, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోపు నిర్మాణాలు పూర్తి చేసి దసరా పండుగ వరకు గృహప్రవేశం చేయాలని ఆయన కోరారు. ఎవరైతే నిర్ణీత గడువులోపు పూర్తిచేసుకోలేని వారికి మంజూరైన ఇంటిని రద్దు చేయడం జరుగుతుందని, అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రజలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే తెలిపారు.

**నేటి నుంచే ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ మొదలు...**

నేటి నుంచి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు మొదలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామంలోని పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణానికి నిధుల మంజూరు... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటగా బేస్మెంట్ వరకు లక్ష రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని, అలాగే రెండో విడత రూఫ్ లెవెల్ వరకు మరో లక్ష లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేయడం జరుగుతుంది. మరియు స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షల రూపాయలు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, నాలుగో విడత ఇంటి నిర్మాణం పూర్తయిన అనంతరం మరో లక్ష అందజేయడం జరుగుతుందని, లబ్ధిదారునికి నాలుగు విడతల్లో అయిదు లక్షలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

**ఇందిరా ఇండ్ల నిర్మాణంలో అధికారుల సమీక్ష...**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులను, అధికారులు ఎప్పటికప్పుడు ఇంటి నిర్మాణాన్ని సమీక్షిస్తూ ఉండాలని, నిర్ణీత గడువులోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులకు సహకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్ణీత గడువులోపు నిర్మించుకొని లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లను, అధికారులు రద్దు చేయడం జరుగుతుందని లబ్ధిదారులను హెచ్చరించారు.

**గత ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదు...**

గత ప్రభుత్వం పది ఏళ్ల పాలనలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని, అప్పటి నాయకులు దోచుకుని దాచుకునుడే తప్ప, ప్రజలను ఆదుకునే స్థితిలో లేని పరిస్థితి మనం చూసామని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలలో పేద ప్రజలను పీల్చుకుతిన్నారే తప్ప, వాళ్ల యొక్క సంక్షేమ గురించి ఏనాడు ఆలోచన చేయలేదని గత ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, హౌసింగ్ అధికారులు, ఆదిభట్ల, తుర్కయంజాల్, మున్సిపల్ కమిషనర్లు అమరేందర్ రెడ్డి, బాలకృష్ణ, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ ఎదుల పాండురంగారెడ్డి, హౌసింగ్ సొసైటీ అధికారులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీల మాజీ కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్‌కు ప్రాధాన్యతనివ్వాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మహా:** రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై "బంగారు రైతు" అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న వెబ్సైట్.. అయోమయంలో ప్రజలు

## పట్టించుకోని సంబంధిత అధికారులు



**వరంగల్ మహా;** గత 10 ఏళ్ల తర్వాత అర్హులైన లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలని అలాగే గత పాద రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఆన్లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డుల కోసం రేషన్ కార్డు స్టేటస్ చూద్దామంటే వెబ్ సైట్ పనిచేయడం లేదని కనీసం మండల కార్యాలయానికి వెళ్లి కనుక్కుందామంటే సంబంధిత అధికారులు, సిబ్బంది సమయానికి ఉదయం (10:30) దాటిన అధికారులు ఎవరు రావడంలేదని ఒకవేళ వచ్చిన ప్రజలకు సరైన సమాధానం ఇవ్వకుండా దాట వేస్తున్నారని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతే కాకుండా రేషన్ కార్డులో లేని వారి పేర్లు తొలగించినప్పటికీ మరల ఆ పేరు కనిపిస్తున్నాయని, ప్రజలు కొత్త రేషన్ కార్డులు అప్లై చేసుకోవడానికి నానా తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొందని వెబ్సైటు సరిగా పనిచేయక సామాన్య ప్రజలు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వారు మండల కార్యాలయం చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తమకు రేషన్ కార్డు తొలగింపు, అప్లై చేసుకోవడానికి సులువైన పద్ధతిలో వీలు కల్పించాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఇట్టి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్ కోరారు.

# అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందొద్దు

## రైతులకు పూర్తి సహకారం అందిస్తాం

### జిల్లా పౌర సరఫరాల అధికారిని వనజాత



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు కొంటామని జిల్లా పౌర సరఫరాల అధికారిని వనజాత తెలిపారు. నియోజకవర్గంలోని దండు మైలారం, బోడకొండ, మంచాల, ఇబ్రహీంపట్నం సహా పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. డీసీఎంఎస్ ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆమె, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు సరిపడా ఇస్తున్నారా? లేదా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుంచి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు. పద్దులు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పంట నష్టపోయిన రైతులకు పూర్తిగా న్యాయం చేస్తామని అధికారిని వనజాత స్పష్టం చేశారు. ప్రభుత్వం సూచించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు, అదనంగా 500 రూపాయల బోనస్ అందజేయడం జరుగుతుందని ఆమె రైతులకు తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం సూచించిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించినట్లయితే అధిక లాభం పొందవచ్చని అన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్లలో సెంటర్లలో రైతులకు వసతులు కల్పిస్తూ సెంటర్లో వద్దకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ సేకరించిన వెంటనే రిజిస్టర్ చేసి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు కావాల్సిన సహకారాన్ని, సెంటర్లో వద్ద ఉన్న అధికారులతో అందించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి ఇంటి కల సాకారం

## ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

### దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** శనివారం అనుమాస్ పల్లి, సలార్ పూర్, ఎక్వాయి పల్లిలోటీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్ లతో కలిసి స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కార్యదర్శులతో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారులకు, ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసి, లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇండ్లు లేని నిరుపేదలు ఎదురు చూసి విసిగి వేసారి పోయారని, ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సర్కారు కొత్తగా ఇండ్లు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ సంతోషించేస్తున్నారని, మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో ఇండ్లు నిర్మించుకొని బిల్లులు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఇండ్లు రాని వాళ్ళు బాధపడకుండా నిరుత్సాహ పడొద్దని, త్వరలోనే దాపాల వారీగా అందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాస్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్, సాలార్పూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఎక్వాయి పల్లి మాజీ ఎంపిటిసి ఉమాపతి, ఎంపీటీసీ పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గురిగాళ్ల లక్ష్మయ్య, నాయకులు రామకృష్ణ, కేశవులు, జగన్ గౌడ్, లకపతి నాయక్, రాజు మోహన్ సుమన్ శంకరయ్య పద్మాకర్ గౌడ్, మల్లేష్, రవి భాను కిరణ్, ఫణీంద్ర, మోహన్ నాయక్, తర్యా నాయక్, శ్రీశైలం, ఇక్బాల్, శ్రీను,మధు, అజీజ్ బాబు, సభవత్ రమేష్, మహమ్మద్ చోటే సభవత్ మల్లేష్ గంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేయర్



**వరంగల్ మహా;** బల్దియా పరిధిలోని 15వ డివిజన్ లో జనరల్ నిధులు రూ.99.80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఏకశిలా జంక్షన్ అభివృద్ధి పనులు, అలాగే రూ.98 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి పనుల తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.80 లక్షల అంచనా వ్యయం తో అంబేద్కర్ విగ్రహం నుండి రెడ్డి పాలెం క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న ఇరువైపులా స్ట్రాం వాటర్ డ్రైన్, అంతర్గత డ్రైన్ ల నిర్మాణానికి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ ఆకుల మనోహర్, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణకు ఎంజీఎం తల్లి లాంటిది

ఎంజీఎం ఆసుపత్రి అకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే నాయిని

పాల్గొన్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్

ప్రజలకు వైద్య సేవలందించడంలో ఎంజీఎం కీలకపాత్ర పోషించాలి

ఆసుపత్రి అభివృద్ధి, పరిశుభ్రత అధికారుల బాధ్యత,కర్తవ్యం

వైద్య సిబ్బంది, వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

వైద్యులు తీరు మార్చుకోక పోతే బదిలీల పై వెళ్లవచ్చు

పేద ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా భావించాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ మహా;** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంటే వరంగల్ ఎంజీఎంలో మాత్రం ఎంతో బాధ్యతగా ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు మౌలిక వసతుల పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది బాధ్యత రాహిత్యంగా ఉన్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన సేవలు అందించే తల్లి లాంటిది ఎంజీఎం ఆసుపత్రి అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుల్లో మొదటగా పర్యటించిన తర్వాత అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కాసేపు మాట్లాడారు. అత్యవసర సేవా విభాగంలో ఉన్న ఎక్స్ రే, ల్యాబ్, ఆక్సిజన్ స్టోర్,సిటీ స్కాన్ ,అల్ట్రాసౌండ్ స్కానింగ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోగులకు అందిస్తున్న భోజనం, బోజన శాల (డైట్) కూడా పరిశీలించారు. పురుషుల,మహిళల వార్డ్ లను, ఫార్మసీ స్టోర్, చిన్న పిల్లల అత్యవసర విభాగ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో పలు వార్డులలో అపరిశుభ్రంగా ఉండటం,వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం,రిజిస్టర్ లను సరిగ్గా నిర్వహించుకోక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయా వార్డుల ఇంచార్జ్ లపై అసహనం వ్యక్తంచేశారు. పేద,మధ్యతరగతి ప్రజలకు గుండె లాంటి ఆసుపత్రిని బాధ్యతాయుతంగా ఉంచకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది,వైద్యులు, అధికారులు నైతిక బాధ్యతగా వ్యవహరించి ఆసుపత్రి పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ప్రజలకు సేవ విషయంలో, ఆసుపత్రి నిర్వహణ పట్ల అభద్రతా భావం కలిగిన వారిని వెంటనే విధుల నుంచి తప్పించాలని, పని చేయలేని పక్షంలో స్వచ్ఛందంగా బదిలీల పై వెళ్ళొచ్చు అని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లు, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## ప్లాస్టిక్ వ్యర్థాలలో చిక్కుకున్న గ్రేహీరోన్ పక్షిని కాపాడిన పెబ్బేల్ సిటీ సభ్యులు



**రాజేంద్రనగర్, మహా :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరం చెరువులో చిక్కుకున్న గ్రే హీరోన్ అనే పక్షి నీ పెబ్బేల్ సిటీ ప్రెసిడెంట్, గౌరవ్ , ఎనీమల్ వారియర్స్ సొసైటీ సభ్యులు ధీరజ్ కావేరి ఇతర విద్యార్థులతో కలిసి పక్షి నీ రెస్క్యూ చేసి కాపాడారు. చెరువులో ఎగిరే ఈ పక్షి కి ప్లాస్టిక్ తాడు చుట్టుకుని గాయాలు కావడంతో గ్రే హీరోన్ పక్షికి చికిత్స చేయించితిరిగి పీరం చెరువులో వదిలిపెట్టారు. నగరంలో అరుదుగా కనిపించే ఈ పక్షి ప్రధానంగా మానేరు, శ్రీరామ్ సాగర్ లాంటి పెద్ద డామ్ ల వద్ద అధికంగా కనిపిస్తాయన్నారు.

## శనీశ్వరుడికి తైలాభిషేకం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా:** శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలోని శనీశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శంకర్ రాజు ముఖి ఆధ్వర్యంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనీశ్వర స్వామికి తైలాభిషేకంచేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయి. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి, ప్రతిష్టలు ఐశ్వర్యం లభిస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రవణ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సభ్యులు అనేగొని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, అమరేందర్, మోహన్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, జగన్ గౌడ్, ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న నీటి బకాయిలు చెల్లించాలి

**రాజేంద్రనగర్, మహా**: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నల్ల లపై హెచ్ఎండిఏ విజిలెన్స్ అధికారులు శనివారం కొరడా జులిపించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మధుర నగర్, ఆర్బి నగర్ పలు కాలనీలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గత మూడు సంవత్సరాల నుంచి నల్ల బిల్లులు చెల్లించపోవడంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లును చెల్లించి క్యాన్ నెంబర్లు పొందాలని అధికారులు సూచించారు.



## పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో నేడు జరిగే యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద 25వ తేది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీపరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించడం జరిగిందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భిక్షాటన చేస్తున్న మహిళలకు కౌన్సెలింగ్

హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న



**హన్మకొండ మహా;** హన్మకొండ నగరంలోని కాకతీయ యూనివర్సిటీ సమీప ట్రాఫిక్ కూడలి వద్ద చిన్న పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్న మహిళలను గుర్తించి శనివారం రోజున చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచినట్లు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న తెలిపారు. సంబంధిత వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. హనుమకొండ జిల్లా గోపాల్పూర్ ప్రాంతానికి చెందిన నలుగురు మహిళల తో పాటు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహిళ మొత్తం ఐదుగురు కలిసి సంవత్సరంలోపు ఉన్న వాళ్ళ పిల్లలతో ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర భిక్షాటన చేస్తున్న క్రమంలో అదే దారిలో వెళ్తున్న యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ వెంకన్న, యూనిట్ పోలీస్ బృందం గమనించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లలతో కలిసి భిక్షాటన చేయవద్దని పిల్లలను సాకలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. కాగా ఇకనుండి ఇలాంటి భిక్షాటన చేయబోమని కష్టపడి పని చేసి పిల్లలను పోషించుకుంటామని భిక్షాటన మహిళలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారు అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పి సుధాకర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, పీ హైమావతి, ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్ పాల్గొన్నారు.



## హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ

**హన్మకొండ మహా;** ఇటీవల నూతన ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ చేరాలు తో కలిసి విధి నిర్వహణలో ఉన్న ఎస్సైలు దేవేందర్, రవి తో పాటు సిద్దయ్య, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ స్టేషన్ లోపల బయట పరిసరాలు రికార్డులు, రిసెప్షన్, రైటర్ రూమ్, విజిటర్స్ ప్లేస్ ను పరిశీలించారు.

## అరంగర్ రైల్వే బ్రిడ్జి కింద సీసీ రోడ్ పనులు జరుగుతున్న ఖాతరు చేయని వాహనదారులు



**రాజేంద్రనగర్, మహా :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గ నగర్ నుంచి అరంఘర్ వైపు వచ్చే వాహనాలు మే 19 నుంచి పదిహేను రోజుల పాటు దుర్గా నగర్ నుంచి కాటేదాన్ వైపు వాహనాలను దారి మళ్లించారు. ఆరంఘర్ రైల్వే బ్రిడ్జి ముందు వాహనాలు రాకుండా భారీకేట్లు ఏర్పాటు చేశారు. అయినా వాహనదారులు వినకుండా కాటేదాన్ వైపు వెళ్లకుండా ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగిస్తూ దుర్గ నగర్ వైపు నుంచి అరంఘర్ రాంగ్ రూట్లో వెళ్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్లో వెళ్లకుండా భారీకేట్లు ఏర్పాటు చేసిన ఫలితం లేకుండా పోయింది. రాంగ్ రూట్ లో వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ పోలీసులతో రోజు వాగ్వాదానికి దిగుతున్నారు. దీంతో ట్రాఫిక్ పోలీసులకు రాంగ్ రూట్ని కంట్రోల్ చేయడానికి తల పట్టుకుంటున్నారు.

# ఆదర్శం... అనిర్వచనీయం

ప్రణవభక్త సమాజం అందరికీ ఆదర్శం

- ఆధ్యాత్మిక కార్యక్రమాలతో రికార్డు
- పద్మశ్రీ, సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ

**మహా :** వందేళ్ళ నుంచి నిరాటంకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అత్తాపూర్ డివిజన్ లోని హైదర్ గూడా ప్రణవభక్త సమాజం అందరికీ మార్గదర్శకంగా నిలిచిందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ అభినందించారు. శనివారం జరిగిన శ్రీ ప్రణవ భక్త సమాజం ఏక శత పంచోత్తర మహోత్సవాలలో పాల్గొన్న ఆయన ఆధ్యాత్మిక ప్రవచనంతో భక్తజనులను అలరించారు. ప్రణవం అంటే ఓంకారమని, ఓంకారం లోనే సృష్టి అంతా ఇమిడి ఉందని అన్నారు. అంత గొప్ప పదంతో ఆధ్యాత్మిక బంధం ఏర్పరచుకున్న ప్రణవ భక్త సమాజం నిజంగా గొప్ప సంస్కృతికి శ్రీకారం చుట్టిందని ప్రశంసించారు. వందేళ్ల కిందటే ప్రణవంతో మహా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాటి పెద్దలు ఎంతో అభినందనీయులని, వారి ఆలోచన విధానం అనిర్వచనీయమైనదని అభినందించారు. ఆధ్యాత్మిక కార్యములతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలను చేపడుతున్న ప్రణవభక్త సమాజం ఎప్పటికీ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రణవభక్త సమాజం మాడుగుల నాగఫణి శర్మను ఘనంగా సత్కరించింది. ప్రణవభక్త సమాజం అధ్యక్షులు ఎం నరసింహ, ఇతర బాధ్యులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, ఎన్.బి. హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర రావు, మెంద్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాలలో రెండవ రోజు శనివారం నాడు వివిధ ఆశ్రమాల అధిపతులు శ్రీశ్రీశ్రీ శంకరానంద గిరి స్వామి, వీరానంద బ్రహ్మచారి ప్రవచనములు భక్తజనులను ఆలోచింపచేసాయి. ఇదే సందర్భంగా హైదర్గూడా హైందవ నగర్ కు చెందిన దాదాపు 30 మంది పుర ప్రముఖులకు భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, సీఐ క్యాస్ట్రో రెడ్డి, అత్తాపూర్ సిఐ నాగేశ్వర రావు లను భక్త సమాజం సన్మానించింది ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమయం కలిసిరాలే దొంగ దొరికిపాయే

కొట్టేసిన సెల్ ఫోన్ లతో పరుగులు తీస్తూ.. వాహనం ఢీకొని చిక్కిన దొంగ


**రాజేంద్రనగర్, మహా:** నార్సింగిపోలీస్ స్టేషన్పరిధిలో ఒక దొంగ సెల్ ఫోన్లు కొట్టేసి పారిపోతూ హైదర్షాకోట్ రోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కోని స్వల్ప గాయాలతో కింద పడిపోయాడు, పడిపోయిన దొంగ వద్ద నుంచి సెల్ ఫోన్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. సెల్ ఫోన్లు ఒకదాని వెంట ఒకటి మోగడం ప్రారంభించడంతో వాహనదారులు అవాక్కయ్యారు. 108 కు ఫోన్ చేసి లోపు వ్యక్తి వద్ద ఆగకుండా మోగుతున్న సెల్ఫోన్లను చూసి ఆన్సర్ చేశారు వాహనదారులు అవతల నుంచి ఫోను పోయిన వ్యక్తులు మా ఫోను మాకు ఇచ్చేయండి అంటూ అడుగుతుండడంతో పారిపోతున్న దొంగ దొరికాడంటూ సమాధానం చెప్పారు. సెల్ ఫోన్లు పోయిన వారందరూ పోలీసులతో కలిసి దొంగ వద్ద ప్రత్యక్షమయ్యారు. వాహనదారులు సెల్ ఫోన్లతో సహా దొంగని పోలీసులకు అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లారీ యజమానుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

తెలంగాణ లారీ యజమానులు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్

జహీరాబాద్ బహిరంగ సభలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడి

**షాద్ నగర్, మహా:** లారీ ట్రాన్స్పోర్ట్ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్లను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ మీడియాకు తెలిపారు. జహీరాబాద్ బహిరంగ సభ సందర్భంగా తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి తమ డిమాండ్లను ముఖ్యమంత్రికి అందజేసినట్లు సాదిక్ తెలిపారు. ఇజమనుల సమస్యలను వివరించగలమన్న సింగల్ పర్మిట్ మరికొన్ని ముఖ్యమైన సమస్యల పైన వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత మంత్రితో ఈ సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బహిరంగ సభలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, తమ సమస్యలను పరిష్కరిస్తారన్న హామీ పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అనేక సమస్యలతో రవాణారంగం కుదెలవుతుందని ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సయ్యద్ సాదిక్ తెలిపారు. తెలంగాణ లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ తరపున సమస్యలు వివరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..



## ప్రణవభక్త సమాజం అందరికీ ఆదర్శం...అనిర్వచనీయం

పద్మశ్రీ, సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ

**రాజేంద్రనగర్, మహా :** అత్తాపూర్ డివిజన్లోని హైదర్గూడా ప్రణవభక్త సమాజం అందరికీ మార్గదర్శకంగా నిలిచింది. వందేళ్ళ నుంచి నిరాటంకంగా ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ ప్రణవభక్త సమాజాన్ని అభినందించారు. శనివారం శ్రీ ప్రణవ భక్త సమాజం ఏక శత పంచోత్తర మహోత్సవాలలో పాల్గొన్న ఆయన ఆధ్యాత్మిక ప్రవచనలతో భక్తజనులను అలరించారు. ప్రణవం అంటే ఓంకారమని, ఓంకారం లోనే సృష్టి అంతా ఇమిడి ఉందన్నారు. అంత గొప్ప పదంతో ఆధ్యాత్మిక బంధం ఏర్పరచుకున్న ప్రణవభక్త సమాజం



నిజంగా గొప్ప సంస్కృతికి శ్రీకారం చుట్టిందని ప్రశంసించారు. వందేళ్ల కిందటే ప్రణవంతో మహా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆనాటి పెద్దలు ఎంతో అభినందనీయులని, వారి ఆలోచన విధానం అనిర్వచనీయమైనదన్నారు. ఆధ్యాత్మిక కార్యములతో పాటు సామాజిక చైతన్యం చేపడుతున్న ప్రణవభక్త సమాజం ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రణవభక్త సమాజం మాడుగుల నాగఫణి శర్మను ఘనంగా సత్కరించారు. ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మంద్ర నరసింహ, పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, హరినాథ్, ఎన్.బి. హరినాథ్, సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మెంద్ర కొమురయ్య, ఏసిపి శ్రీనివాస్, సీఐ క్యాస్ట్రో రెడ్డి, అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఇకపై ఆలా కుదరదు

### శాంసంగ్‌కు ట్రంప్ వార్నింగ్

అమెరికాలో ఐఫోన్లను తయారు చేయకపోతే యాపిల్ కంపెనీపై 25 శాతం సుంకాలను విధిస్తామని యూఎస్ ప్రెసిడెంట్ 'డొనాల్డ్ ట్రంప్' పేర్కొన్నారు. ఇప్పుడు ఈ రూల్ శాంసంగ్ సహా ఇతర అన్ని స్మార్ట్‌ఫోన్ సంస్థలకు వర్తిస్తుందని ట్రంప్ వైట్ హౌస్ వద్ద మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. అమెరికా విధించే సుంకాల ప్రభావం ఉండకూడదు అనుకుంటే.. స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇక్కడే (అమెరికాలో) ప్లాంట్స్ ఏర్పాటు చేసుకోవాలి. అలా కాకుండా భారతదేశంలో లేదా ఇతర ఏ దేశంలోనో తయారు చేసిన ఫోన్లను అమెరికాకు దిగుమతి చేసుకుంటే.. 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. సౌత్ కొరియా దిగ్గజమైన 'శాంసంగ్' అమెరికా మార్కెట్లో అత్యధిక అమ్మకాలు చేపడుతున్న రెండో మొబైల్ కంపెనీగా ఉంది. గ్లోబల్ మార్కెట్లో ఈ సంస్థ ప్రతి సంవత్సరం 220 మిలియన్ ఫోన్స్ విక్రయిస్తోంది. ఇందులో సుమారు 60 శాతం ఫోన్స్.. వియత్నాంలో ఉత్పత్తి అవుతున్నాయి. ఇక్కడి నుంచే ప్రపంచంలోనే చాలా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇకపై ఈ విధానంతో అమెరికాకు శాంసంగ్ ఫోన్స్ తీసుకుని వస్తే.. సుంకాలు చెల్లించక తప్పదు.




## ఎల్ఐసీ గిన్నిస్ రికార్డ్: 24 గంటల్లో..

ప్రభుత్వరంగ బీమా సంస్థ 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (LIC).. కేవలం 24 గంటల్లో అత్యధిక జీవిత బీమా పాలసీలు విక్రయించి.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. జనవరి 20న భారతదేశం అంతటా 4,52,839 మంది ఎల్ఐసీ ఏజెంట్లు 5,88,107 జీవిత బీమా పాలసీలను విజయవంతంగా పూర్తి చేశారు. బీమా చరిత్రలో 24 గంటల వ్యవధిలో ఈ స్థాయిలో పాలసీలు జారీ చేయడం ఇదే మొదటిసారి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించింది. 24 గంటల్లో అత్యధిక జీవిత బీమా పాలసీలు అమ్ముడయ్యాయని ఎల్ఐసీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించించింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ అనేది.. మా ఏజెంట్ల అవిశ్రాంత అంకితభావం, నైపుణ్యం, అవిశ్రాంత పనికి నిదర్శనం. కస్టమర్లు, వారి కుటుంబాలకు కీలకమైన ఆర్థిక రక్షణను అందించాలనే మా లక్ష్యం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఎల్ఐసీ పేర్కొంది. జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే' నాడు ప్రతి ఏజెంట్ కనీసం ఒక పాలసీని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తూ.. ఎల్ఐసీ ఎండీ & సీఈఓ సిద్ధార్థ మొహంతి చేపట్టిన చొరవకు నిదర్శనమే ఈ రికార్డు అని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సీఈఓ సిద్ధార్థ మొహంతి మాట్లాడుతూ.. 'మ్యాడ్ మిలియన్ డే'ని చారిత్రాత్మకంగా మార్చినందుకు కస్టమర్లు, ఏజెంట్లు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

## అశోక్ లేలాండ్ బోనస్ షేర్లు

**ముంబై:** వాణిజ్య వాహన రంగ దిగ్గజం అశోక్ లేలాండ్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 33 శాతంపైగా జంప్‌చేసి రూ. 1,246 కోట్లను తాకింది. ఆదాయం పుంజుకోవడం ఇందుకు ప్రధానంగా సహకరించింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 934 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 13,542 కోట్ల నుంచి రూ. 14,696 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 12,037 కోట్ల నుంచి రూ. 13,097 కోట్లకు పెరిగాయి. ఈ నెల(మే) 22న చెల్లించిన(రెండో) రూ. 4.25 డివిడెండ్‌ను తుది డివిడెండ్‌గా ప్రకటించింది. మరోవైపు వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీకి బోర్డు అనుమతించినట్లు వెల్లడించింది. దీంతో ప్రతీ షేరుకి మరో షేరుని ఉచితంగా జారీ చేయనుంది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి కంపెనీ నికర లాభం రూ. 2,696 కోట్ల నుంచి రూ. 3,383 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం రూ. 45,703 కోట్ల నుంచి రూ. 48,535 కోట్లకు ఎగసింది. వెరసి క్యూ4తోపాటు పూర్తి ఏడాదిలో రికార్డ్ ఆదాయం సాధించినట్లు కంపెనీ చైర్మన్ ధీరజ్ హిందుజా పేర్కొన్నారు. గతేడాది మొత్తం వాణిజ్య వాహన విక్రయాలు 1,95,093 యూనిట్లను తాకాయి. కంపెనీ ఆర్థికంగా పటిష్టస్థితిలో ఉన్నట్లు కంపెనీ ఎండీ, సీఈవో షేను అగర్వాల్ పేర్కొన్నారు. 2025 మార్చికల్లా రూ. 4,242 కోట్ల నగదు నిల్వలున్నట్లు వెల్లడించారు. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 0.4 శాతం బలపడి రూ. 240 వద్ద ముగిసింది.

## ఆధార్ అప్‌డేట్ గడువు జూన్ 14 వరకే..

దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్ ఆధార్. జారీ చేసినప్పటి నుంచి వీటిని ఇంత వరకూ అప్‌డేట్ చేసుకోనివారు వెంటనే చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకునేందుకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడీఏఐ)అవకాశం కల్పించింది. ఇందుకోసం గతేడాది గడువును విధించింది. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ ప్రస్తుతానికి జూన్ 14 వరకు గడువు విధించారు. ఆ తర్వాత రూ .50 రుసుమును చెల్లించి ఆధార్ కేంద్రాల వద్ద అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ అండ్ అప్‌డేట్ రెగ్యులేషన్స్, 2016 ప్రకారం.. కార్డుదారులు తమకు కార్డు జారీ చేసినప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వారి గుర్తింపు రుజువు (పీఓఐ), చిరునామా రుజువు (పీఓఏ) అప్‌డేట్ చేసుకోవాలి. రెగ్యులర్ అప్‌డేట్లు ఆధార్ లోని సమాచారం, ప్రస్తుత డాక్యుమెంటేషన్‌కు అనుగుణంగా ఉండేలా చూస్తాయి. ఆధార్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకోకపోతే ప్రభుత్వ సబ్సిడీలను పొందేటప్పుడు, బ్యాంకు ఖాతాలను తెరిచేటప్పుడు లేదా ఇతర అవసరమైన కేవైసీ ప్రక్రియలను పూర్తి చేసేటప్పుడు సమస్యలకు దారితీయవచ్చు. అంతేకాకుండా ఆధార్ సమాచారాన్ని క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకోవడం వల్ల డెమోగ్రాఫిక్ డేటాబేస్‌లో ఖచ్చితత్వాన్ని నిర్వహించడానికి అధికారులకు వీలవుతుంది. తద్వారా దుర్వినియోగాలు, మోసాలు నివారించడంతోపాటు




ప్రజా సేవల్లో జాప్యాలు, తిరస్కరణలను తగ్గించడానికి ఆస్కారం కలుగుతుంది.

**ఆన్‌లైన్‌లో ఏమేమి అప్‌డేట్ చేయవచ్చు?**

ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకునే సౌకర్యాన్ని యూఐడీఏఐ అందిస్తున్నప్పటికీ, ఆధార్‌లోని కొన్ని రకాల వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు మాత్రమే అవకాశం ఉంది. యూఐడీఏఐ ప్రస్తుతం మై ఆధార్ పోర్టల్ ద్వారా నిర్దిష్ట డెమోగ్రాఫిక్ వివరాలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడానికి అనుమతిస్తోంది. అవి ఏమిటంటే..

- పేరు (చిన్న మార్పులు చేసుకోవచ్చు)
- పుట్టిన తేదీ (కొన్ని పరిమితులున్నాయి)
- చిరునామా
- జెండర్
- భాష ప్రాధాన్యతలు

**బయోమెట్రిక్ సమాచారం మారదు**

ఆన్‌లైన్‌లో ఆధార్ బయోమెట్రిక్ సమాచారం అప్‌డేట్ చేసేందుకు వీలులేదు. ఫోటో, వేలిముద్రలు, ఐరిస్ (కనుపాప) స్కాన్ వంటి బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయాలనుకుంటే, భౌతికంగా ఆధార్ నమోదు కేంద్రంలో మాత్రమే చేసుకోవాలి. ఎందుకంటే బయోమెట్రిక్ వివరాలను ధ్రువీకరించాల్సిన అవసరం ఉంటుంది. అందుకు అవసరమైన పరికరాలు కేంద్రాల వద్ద మాత్రమే ఉన్నాయి.

**ఆన్‌లైన్‌లో ఆధార్ అప్‌డేట్ ఇలా..**

- అధికారిక పోర్టల్ https://myaadhaar.uidai.gov.in ను సందర్శించండి.
- "లాగిన్" బటన్ పై క్లిక్ చేసి మీ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయండి.
- రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వన్ టైమ్ పాస్వర్డ్ (ఓటీపీ) వస్తుంది. మీ ప్రొఫైల్ యాక్సెస్ చేయడానికి దానిని నమోదు చేయండి.
- లాగిన్ అయిన తర్వాత పేజీ పై కుడివైపున ఉన్న 'డాక్యుమెంట్ అప్‌డేట్'పై క్లిక్ చేయాలి. ఇక్కడ మీ ప్రస్తుత గుర్తింపు రుజువు, చిరునామా రుజువును ధ్రువీకరించి అప్‌డేట్ చేస్తారు.
- డ్రాప్‌డౌన్ మెనూ నుంచి తగిన డాక్యుమెంట్ రకాలను ఎంచుకుని స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేయాలి. ఫైళ్లు JPEG, PNG లేదా PDF ఫార్మాట్ లో, 2MB కంటే తక్కువ పరిమాణంలో ఉండేలా చూసుకోండి.
- వివరాలన్నీ సరిచూసుకుని డాక్యుమెంట్ లను సబ్‌మిట్ చేయండి. తర్వాత మీకొక సర్వీస్ రిక్వెస్ట్ నెంబరు (SRN) వస్తుంది. దీనితో అప్‌డేట్ స్థితిని ట్రాక్ చేయడానికి అవకాశం ఉంటుంది.

## రేంజ్ రోవర్ హిమాలయన్: సరికొత్త స్పెషల్ ఎడిషన్




రేంజ్ రోవర్ రణథంబోర్ స్పెషల్ ఎడిషన్ మంచి ఆదరణ పొందటంతో.. కంపెనీ ఇప్పుడు మరో స్పెషల్ ఎడిషన్‌ను 'హిమాలయన్' పేరుతో లాంచ్ చేయడానికి సిద్ధమైంది. ఇది లేత పెయింట్ షేడ్స్ పొందనున్నట్లు సమాచారం. రేంజ్ రోవర్ హిమాలయన్ ఎడిషన్ గురించి కంపెనీ చాలా వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. కానీ ఇది ఇప్పుడున్న అన్ని ఎడిషన్స్ కంటే కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీ ఈ స్పెషల్ ఎడిషన్‌ను ఎన్ని యూనిట్లకు పరిమితం చేసింది. ఎప్పటి నుంచి విక్రయిస్తుందనే విషయాలను కూడా వెల్లడించలేదు. స్పెషల్ ఎడిషన్లకు డిమాండ్ పెరగడంతో.. హిమాలయన్ ఎడిషన్స్ లాంచ్ చేయడానికి సిద్ధమైనట్లు.. జేఎల్ఆర్ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ మార్టిన్ లింపెర్ట్ పేర్కొన్నారు. కస్టమర్లు మరిన్ని స్పెషల్ ఎడిషన్స్ కోరుకుంటున్నారు. కాబట్టి మేము మరో మోడల్ ప్లాన్ చేస్తున్నామని ఆయన అన్నారు. గతంతో పోలిస్తే.. రేంజ్ రోవర్ కార్లు మంచి అమ్మకాలను పొందుతున్నాయి. గడచిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 40 శాతం వృద్ధిని నమోదు చేసింది. దీంతో లగ్జరీ విభాగంలో మూడో స్థానానికి చేరింది. రేంజ్ రోవర్ & రేంజ్ రోవర్ స్పోర్ట్ యొక్క స్థానిక అసెంబ్లీ మోడళ్ల అమ్మకాలు 2.5 రెట్లు పెరిగాయి.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## గుజరాత్‌లో పాకిస్థాన్ గూఢచారి అరెస్ట్

కచ్: సరిహద్దు భద్రతా దళం (BSF), భారత వైమానిక దళం (IAF)కు సంబంధించిన కీలక రహస్య సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నాడనే ఆరోపణలపై ఓ వ్యక్తిని గుజరాత్‌లోని కచ్‌లో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్ట్ చేసింది. ఆరోగ్య కార్యకర్తగా పని చేస్తున్న సహ్‌దేవ్ సింగ్ గోహిల్ అనే వ్యక్తి,.. 2023 జూన్, జూలై మధ్యలో వాట్సాప్ ద్వారా అదితి భరద్వాజ్ అనే మహిళతో అతడు పరిచయం పెంచుకోగా.. ఆమె పాకిస్థాన్ ఏజెంట్ అని అతనికి ఆ తర్వాత తెలిసింది. కొత్తగా నిర్మిస్తున్న బీఎస్ఎఫ్, ఐఏఎఫ్ సైట్‌ల ఫోటోలు వీడియోలు ఆమె అడగటంతో వాట్సాప్ ద్వారా వాటిని పంపించాడని గుజరాత్ ఏటీఎస్ సీనియర్ అధికారి కే సిద్ధార్థ్ తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో గోహిల్ తన ఆధార్ వివరాల ద్వారా ఒక సిమ్ కార్డును కొనుగోలు చేశాడని.. పాక్ మహిళా ఏజెంట్‌తో సంప్రదింపుల కోసం వాట్సాప్‌ను యాక్టివేట్ చేశాడు. ఆ తర్వాత పాకిస్థాన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న ఆ నంబర్ నుంచి బీఎస్ఎఫ్, ఐఏఎఫ్ సదుపాయాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు షేర్ చేశాడు. గూఢచార చర్యకు పాల్పడిన గోహిల్‌కు గుర్తు తెలియని వ్యక్తి రూ.40,000 చెల్లించినట్లు నిర్ధారించిట్లు ఏటీఎస్ అధికారి తెలిపారు.

## పాక్ ప్రతినిధికి చుక్కలు చూపించిన భారత్

**న్యూయార్క్:** దాయాది దేశం పాకిస్తాన్‌కు భారత్ చుక్కలు చూపిస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తీరును ప్రపంచ వేదికలపై భారత్ ప్రశ్నిస్తూ..దాయాదిని ఇరుకునపెడుతోంది. తాజాగా ఐక్యరాజ్యసమితిలో పాక్ రాయబారి అసిమ్ ఇఫ్తికర్ అహ్మద్ మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అంతటితో ఆగకుండా.. ఇటీవల భారత్, పాకిస్తాన్ మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులను గురించి ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది.



ఐక్యరాజ్యసమితిలో సాయుధ సంఘర్షణలో పౌరుల రక్షణ అంశంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా పాక్ రాయబారి పై వ్యాఖ్యలు చేశారు. అనంతరం, ఐరాసాలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్.. పాకిస్తాన్‌కు కౌంటరిచ్చారు. హరీశ్ మాట్లాడుతూ.. 'ఉగ్రవాదులకు, పౌరులకు మధ్య తేడా చూపని పాకిస్తాన్‌కు ప్రజల ప్రాణాలను రక్షించడం గురించి మాట్లాడే అర్హత లేదు. పాక్ ప్రతినిధి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. భారత్ దశాబ్దాలుగా పాక్ ప్రాయోజిత ఉగ్రవాదులతో పోరాడుతోంది. 26/11 ముంబై దాడుల నుంచి ఇటీవల పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్ర దాడులు చేశారు. పౌరులే ప్రధాన లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. పహల్గాం దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించి పాక్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో మృతిచెందిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ సీనియర్ ప్రభుత్వ, పోలీసు, సైనిక అధికారులు హాజరై నివాళులర్పించడం చూశాం. ఉగ్రవాదులు, పౌరుల మధ్య తేడాను గుర్తించని ఆ దేశానికి మమ్మల్ని విమర్శించే అర్హత లేదు. భారత పౌరులే లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. గురుద్వారాలు, దేవాలయాలు, సైనిక స్థావరాలను కావాలనే లక్ష్యంగా చేసుకుంది. ఇలాంటి పనులు చేస్తూ బోధనలు చేయడం హాస్యాస్పదం అంటూ చురకలు అంటించారు. భారత్ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. 65 సంవత్సరాల క్రితం సింధు జల ఒప్పందంలోకి చిత్తశుద్ధితో ప్రవేశించింది. ఒప్పందంపై స్ఫూర్తితో, స్నేహ భావంతోనే ఇన్ని రోజులు ఉంది. ఆరున్నర దశాబ్దాలుగా భారత్‌పై పాకిస్తాన్ మూడు యుద్ధాలు చేసింది. ఉగ్రదాడులకు పాల్పడింది. సింధు జలాల ఒప్పందం స్ఫూర్తిని ఉల్లంఘించింది. నాలుగు దశాబ్దాలలో 20,000 మందికి పైగా భారతీయులు ఉగ్రవాద దాడుల్లో మరణించారు అని చెప్పుకొచ్చారు.

## చల్లని కబురు..

### కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు




**తిరువనంతపురం:** దేశంలో రైతులకు శుభవార్త. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. సాధారణం కన్నా 8 రోజులు ముందుగానే ఈ రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రుతు పవనాల ఎఫెక్ట్‌తో కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో, మున్సిపల్ శాఖ సిబ్బంది రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు.


## పాక్ విమానాలపై గగనతల నిషేధం పొడిగింపు




**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ విమానాలపై విధించిన గగనతల నిషేధాన్ని కేంద్రం శుక్రవారం జూన్ 23వ తేదీ వరకు పొడిగించింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఇరు దేశాల నడుమ కొనసాగిన ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ విమానాలపై గగనతల నిషేధం విధించడం తెల్సిందే. దీని ప్రకారం.. పాకిస్తాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలు లేదా లీజు/అద్దె విమానాలతోపాటు మిలటరీ విమానాలు సైతం భారత గగనతలంలోకి ప్రవేశించరాదు. భారత్‌లో రిజిస్టరయిన, భారతీయులు నిర్వహించే విమానాలేవీ జూన్ 24వ తేదీ ఉదయం వరకు తమ గగనతలంలోకి ప్రవేశించరాదంటూ అంతకుముందు పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

## 43 ఏళ్ల న్యాయపోరాటం.. 104 ఏళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి

**కౌశాంబి:** దేశంలోని కొన్ని కోర్టుల్లో కేసులు ఏళ్ల తరబడి కొనసాగుతుంటాయంటారు. ఇలాంటి పెండింగ్ కేసుల కారణంగా కోర్టును ఆశ్రయించిన పలువురు ఇబ్బందులు పడుతుంటారు. ఇదే తరహాకు చెందిన ఒక ఉదంతం ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. హత్య, హత్యాయత్నం నేరాల కింద 43 ఏళ్లపాటు జైలు జీవితం అనుభవించిన తర్వాత 104 ఏళ్ల వృద్ధుడికి ఎట్టకేలకు విముక్తి లభించింది. యూపీలోని అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు కౌశాంబి జిల్లా జైలు అధికారులు ఆయన్ను విడిచిపెట్టారు. కౌశాంబి జిల్లా గౌరయె గ్రామానికి చెందిన లఖన్ 1921 జనవరి 4వ తేదీన జన్మించినట్లు జైలు రికార్డుల్లో ఉంది. 1977 ఆగస్ట్ 16వ తేదీన గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాట సమయంలో ప్రభు సరోజ్ అనే వ్యక్తిని చంపడంతోపాటు మరొకరిపై హత్యాయత్నం ఆరోపణలపై లఖన్, మరో ముగ్గురిపై ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఆరోపణలు రుజువు కావడంతో 1982లో ప్రయాగ్‌రాజ్ సెషన్స్ కోర్టు ఈ నలుగురికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. దీనిపై లఖన్ అలహాబాద్ హైకోర్టుకు అప్పీల్ చేసుకున్నారు. దిగువ కోర్టులో ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే నిందితుల్లో ముగ్గురు చనిపోయారు. తాజాగా, అలహాబాద్ హైకోర్టు లఖన్ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆయన్ను విడుదల చేయాలని మే 2వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జైలు అధికారులు మంగళవారం లఖన్‌ను విడుదల చేసి, కౌశాంబి జిల్లాలోని షరీరా ప్రాంతంలో ఉంటున్న ఆయన కుమార్తె ఇంటి వద్దకు తీసుకెళ్లి అప్పగించారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | MOVIE NEWS | ఆదివారం, హైదరాబాద్ | 25-05-2025

ANN తెలుగు





# రెండు వారాల్లో ప్రభాస్ ది రాజాసాబ్ టీజర్

## నిర్మాత ఎస్‌కేఎన్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ (Raaja Saab). టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో రెండు వారాల్లో రాజాసాబ్ టీజర్ రాబోతుందని బేబి నిర్మాత ఎస్‌కేఎన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక మూవీ ఈవెంట్‌లో ఆయన వెల్లడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమపై పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కల్యాణ్ తెలుగు చిత్ర పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా సినిమా సంఘాల ప్రతినిధులు సీఎంను కలిశారా ? సినీ పెద్దలు, అగ్రనటులను వైసీపీ ప్రభుత్వం ఎలా చూసిందో, ఎన్ని ఇబ్బందులు పెట్టిందో మరిచిపోయారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. చలనచిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మా అసోసియేషన్ మరిచినట్లున్నాయని ఎద్దేవా చేశారు. ఇకపై వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని అన్నారు. తెలుగు చిత్రసీమ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌నకు కృతజ్ఞతలు అంటూ పవన్ కల్యాణ్ కార్యాలయం శనివారం సాయంత్రం ప్రకటనను విడుదల చేసింది తమ ప్రభుత్వం వ్యక్తులను కాదు. సినీరంగం అభివృద్ధినే చూస్తుందని వెల్లడించారు. అందరూ కలిసి రావాలన్న సూచనలకు సానుకూలంగా స్పందించలేదని ఆరోపించారు. ఏపీలో రూ. కోట్ల పెట్టుబడులతో నిర్మించే చిత్రాలను ప్రోత్సాహిస్తామని చెప్పాం. సృజనాత్మక వ్యాపారంలో ఉన్నవారి గౌరవానికి భంగం వాటిల్లకూడదని చెప్పామని , కొన్ని సినిమాల విడుదలకు ముందు టికెట్ల ధరను పెంచామని గుర్తు చేశారు. కాగా పవన్ కల్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు విడుదలకు ముందు తమ డిమాండ్ల సాధనకు సినిమా థియేటర్లను మూసివేస్తామని ఎగ్జిబ్యూటర్లు నిర్మాతలను హెచ్చరించిన మేరకు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి.



# అనుకున్నంత సైలెంట్ కాదు..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌పై యువ నటి మాళవిక మోహనన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బయట కనిపించే ప్రభాస్ ఇమేజ్‌కు భిన్నంగా ఆయన వ్యక్తిత్వం ఉంటుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'ది రాజా సాబ్' చిత్రంలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ అనుభవాలను పంచుకుంటూ, ప్రభాస్ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మాళవిక మోహనన్ ఇటీవల సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటిస్తూ, ప్రభాస్‌తో తన అనుభవాలను పంచుకున్నారు. "నేను ప్రభాస్ సార్‌ను కలవడానికి ముందు ఆయన ఇంటర్వ్యూలు చూసినప్పుడు చాలా సైలెంట్‌గా, రిజర్వ్‌డ్‌గా ఉంటారని అనుకున్నాను. కానీ ఆయనను స్వయంగా కలిసినప్పుడు మంచి మాటకారి, సూపర్ ఫన్, ఫన్నీ అని అర్థమైంది" అని మాళవిక తెలిపారు. ప్రభాస్‌తో సమయం గడపడానికి చాలా చక్కని వ్యక్తులలో ఒకరని, ఆయన చుట్టూ ఎప్పుడూ బోరింగ్ క్షణమే ఉండదని ఆమె ప్రశంసించారు. ప్రభాస్ తన సహనటులను సెట్‌లో ఆహారంతో ఆకట్టుకుంటారని, ఒక గ్రామానికి సరిపడా రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేస్తారని మాళవిక మోహనన్ గతంలోనూ వెల్లడించారు. ఇటీవల విడుదలైన 'కల్కి 2898 AD' సినిమా విజయం తర్వాత కూడా ప్రభాస్ చాలా సింపుల్‌గా, డౌన్ టు ఎర్త్ గా ఉన్నారని ఆమె కొనియాడారు. మాళవిక చేసిన ఈ వ్యాఖ్యలు ప్రభాస్ అభిమానులను మరింత సంతోషపరుస్తున్నాయి. 'ది రాజా సాబ్' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్, మాళవిక మోహనన్ ల కాంబినేషన్ ఈ సినిమాకు మరింత ఆకర్షణగా మారింది.

డా వార్తలు | SPORTS NEWS



# 25 ఏళ్లకే టీమిండియా కెప్టెన్‌గా..

భారత టెస్టు క్రికెట్ జట్టుకు కొత్త నాయకుడొచ్చాడు. రోహిత్ శర్మ వారసుడు ఎవరో తేలిపోయింది. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. అందరూ ఊహించినట్టే గిల్‌కే భారత జట్టు పగ్గాలను బీసీసీఐ అప్పగించింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం అధికారికంగా ప్రకటించింది. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ పంజాబీ క్రికెటర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశామని ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌పేర్కొన్నాడు.ఇక అరంగేట్రం చేసిన ఐదేళ్లలోనే భారత జట్టు కెప్టెన్‌గా ఎదిగిన గిల్‌పై సర్వాత్ర ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇది కదా సక్సెస్ అంటూ గిల్‌ను నెటిజన్లు కొనియాడుతున్నారు. గిల్ 2020లో ఆస్ట్రేలియాపై తన టెస్టు అరంగేట్రం చేశాడు.

### 25 ఏళ్ల వయస్సులోనే?

భారత టెస్టు జట్టుకు 17 ఏళ్ల తర్వాత యువ కెప్టెన్ వచ్చాడు. 2008లో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే నుంచి భారత టెస్టు జట్టు పగ్గాలను ఎంఎస్ ధోని చేపట్టాడు. అప్పటికి ధోని వయస్సు 27 ఏళ్లు. ఆ తర్వాత 8 ఏళ్ల పాటు భారత జట్టును మిస్టర్ కూల్ నడిపించాడు. అనంతరం 2014 డిసెంబరులో ధోనీ నుంచి కోహ్లికి టెస్టు కెప్టెన్సీ దక్కింది. అప్పటికి విరాట్‌కు 27 ఏళ్లు. కోహ్లి సరిగ్గా ఏడేళ్ల పాటు రెడ్‌బాల్ ఫార్మాట్‌లో భారత జట్టుకు సారథ్యం వహించాడు. కోహ్లి నాయకత్వంలోనే తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. 2021 ఆఖరిలో కోహ్లి టెస్టు కెప్టెన్సీకి రాజీనామా చేయడంతో అతడి వారుసుడిగా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టాడు. రోహిత్ శర్మ టెస్టు కెప్టెన్‌గా ఎంపికయ్యేటప్పటికి అతడి వయస్సు 34 ఏళ్లు. ఇప్పుడు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో శుబ్‌మన్ గిల్ 25 ఏళ్ల వయస్సులోనే కొత్త టెస్టు కెప్టెన్‌గా నియిమితుడయ్యాడు. దీంతో దిగ్గజ కెప్టెన్లు ధోని, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మల కంటే అతి తక్కువ వయస్సులోనే టీమిండియా నాయకుడిగా ఎంపికై గిల్ చరిత్ర సష్టించాడు. ఓవరాల్‌గా భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా ఎంపికైన ఐదవ అతి పిన్న వయస్కుడిగా గిల్ నిలిచాడు. గిల్ ప్రస్తుత వయస్సు 25 సంవత్సరాల 285 రోజులు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో మాజీ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడి (21 సంవత్సరాల 77 రోజులు) అగ్రస్థానంలో ఉన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్టులు ఆడి 35.06 సగటుతో 1893 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 7 హాఫ్ సెంచరీలు, ఐదు శతకాలు ఉన్నాయి.

### టెస్టుల్లో అతి పిన్న వయస్కులైన భారత కెప్టెన్లు వీరే..

మన్సూర్ అలీ ఖాన్ పటౌడి (21 సంవత్సరాల, 77 రోజులు)
సచిన్ టెండూల్కర్ (23 సంవత్సరాల, 169 రోజులు)
కపిల్ దేవ్ (24 సంవత్సరాల, 48 రోజులు), రవి శాస్త్రి (25 సంవత్సరాల, 229 రోజులు), శుబ్‌మాన్ గిల్ (25 సంవత్సరాల, 285 రోజులు)

# సమీర్ రిజ్వీ మెరుపులు

## పంజాబ్‌పై ఢిల్లీ ఘన విజయం



ఐపీఎల్2025 సీజన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. పంజాబ్ కింగ్స్‌తో శనివారం నాటి మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. పంజాబ్ విధించిన 207 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్, ఫాఫ్ డుప్లెసిస్ ధాటిగా ఆడటంతో ఐదు ఓవర్లలోనే 50 పరుగులు చేసింది. అయితే, ఆరో ఓవర్ మూడో బంతికి రాహుల్ (21 బంతుల్లో 35) మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో అవుట్ కాగా.. పవర్ ప్లే ముగిసే సరికి ఢిల్లీ వికెట్ నష్టానికి 61 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లలో డుప్లెసిస్ (15 బంతుల్లో 23) కూడా అవుటయ్యాడు. వన్‌డౌన్ బ్యాటర్ కరుణ్ నాయర్ (27 బంతుల్లో 44) మెరుపులు మెరిపించగా .. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన సెదీకుల్లా అటల్ (22) ఫర్వాలేదనిపించాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యత తీసుకున్న సమీర్ రిజ్వీ ధనాధన్ దంచికొట్టాడు. 22 బంతుల్లో 50 పరుగులు చేసిన అతడు.. తొలి ఐపీఎల్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మొత్తంగా 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఐదు సిక్సర్ల సాయంతో 58 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ 18 పరుగులతో అతడికి తోడుగా నిలిచాడు. ఈ క్రమంలో మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ లక్ష్యాన్ని అందుకుంది. ఇక పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ రెండు, మార్కో యాన్సెన్, ప్రవీణ్ దూబే ఒక్కో వికెట్ తీశారు. కాగా ఈ ఓటమితో పంజాబ్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం 17 పాయింట్లతో ఉన్న పంజాబ్ ఆఖరిదైన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై గెలిస్తేనే టాప్2లో నిలిచే అవకాశం ఉంటుంది.

**శ్రేయస్ ఫిఫ్టీ, స్టొయినిస్ మెరుపులు**

ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. జైపూర్ వేదికగా శనివారం నాటి ఈ మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (6)ను ముస్తాఫిజుర్ రహ్మాన్ సింగిల్ డిజిట్ స్కోరు వద్ద పెవిలియన్‌కు పంపాడు. అయితే, మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (18 బంతుల్లో 28), జోష్ ఇంగ్లిస్ (12 బంతుల్లో 32) కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఇక శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 34 బంతుల్లో 53 పరుగులు సాధించాడు. కానీ శ్రేయస్ అవుటైన తర్వాత పంజాబ్ ఇన్నింగ్స్ మళ్లీ నెమ్మదిగా సాగింది. నేహాల్ వధేరా (16), శశాంక్ సింగ్ (11) నిరాశపరచగా.. మార్కస్ స్టొయినిస్ మెరుపులతో పంజాబ్ 200 పరుగుల మార్కు దాటింది. స్టొయినిస్ 16 బంతుల్లో 44 పరుగులతో రాణించాడు. ఆఖర్లో హర్‌ప్రీత్ బ్రార్ 2 బంతుల్లో 7 పరుగులతో స్టొయినిస్‌తో కలిసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక ఢిల్లీ బౌలర్లలో ముస్తాఫిజుర్ రహ్మాన్ మూడు వికెట్లు తీయగా.. విప్రాజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ముకేశ్ కుమార్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా 207 పరుగుల లక్ష్యంతో ఢిల్లీ బ్యాటింగ్‌కు దిగింది.

# ఆర్సీబీ కెప్టెన్‌కు భారీ షాక్.. రూ. 24 లక్షల జరిమానా

ఐపీఎల్2025లో భాగంగా శుక్రవారం లక్నో వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓటమి పాలైంది. అయితే ఓటమి బాధలో ఉన్న ఆర్సీబీ కెప్టెన్ రజిత్ పాటిదార్‌కు భారీ షాక్ తగిలింది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ మెయింటైన్ చేసినందుకు గానూ పాటిదార్‌కు రూ. 24 లక్షల భారీ జరిమానా ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ విధించింది. అలాగే జట్టులో ఇంపాక్ట్ ప్లేయర్ సహా అందరూ రూ. 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. ఈ సీజన్‌లో ఆర్సీబీ జట్టు స్లో ఓవర్ రేట్‌ను నమోదు చేయడం ఇది రెండోసారి. అందుకే అంత భారీ మొత్తంలో జరిమానా విధించారు. కాగా ఈ మ్యాచ్‌లో బెంగళూరు సారథిగా జితేష్ శర్మ వ్యవహరించినప్పటికి.. రూల్స్ ప్రకారం ఎవరైతే ఫుల్ టైమ్ కెప్టెన్‌గా ఉంటారో వారే ఫైన్‌ను భరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే పాటిదార్‌పై జరిమానా పడింది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు కూడా స్లో ఓవర్ రేట్ (Slow over rate) కారణంగా జరిమానా విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం కమిన్స్‌కు తొలిసారి స్లో ఓవర్ రేట్ కారణంగా రూ. 12 లక్షలు జరిమానా పడింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com